# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 26 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 359/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీ సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ గిఫ్ట్..



## అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యం..!!

### గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్లు..

ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధివిధానాలు

: మంత్రి పార్థసారథి

**విజయవాడ :** అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రూ.వేల కోట్లు దారి మళ్లించారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 1.14 లక్షల ఇళ్లు నిర్మించామన్నారు. తణుకు మండలం తేతలిలో ఫిబ్రవరి 1న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. "గృహ నిర్మాణానికి ఆర్నెల్లలో రూ.502 కోట్లు ఖర్చు చేశాం. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. రూ.502 కోట్లు ఖర్చు పెట్టాం. పీఎంఏవై కింద మార్చిలోపు 7లక్షల ఇళ్లు నిర్మించాలనేది లక్ష్యం. పీఎంఏవై రెండో విడతలో 6 లక్షల ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రామీణ పేదలకు 3 సెంట్లు, పట్టణ పేదలకు 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తాం. విజయసాయికి చేసిన తప్పులు తెలుసు కాబట్టే రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో మా పార్టీకి సంబంధం లేదు. రాబోయే రోజుల్లో వైకాపా ఖాళీ అవుతుంది" అని పార్థసారథి అన్నారు.


2

## నిర్మాణంలో లోపాలుంటే బాధ్యులపై చర్యలు

: ఎంపీ పురందేశ్వరి






## రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో...

# పెట్టడమే లక్ష్యం..!!

మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలి

ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడితే.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం..

ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడితే.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు.

- ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ ఎంతో అభివృద్ధి చెందింది
- దేశంలో మొదటిసారి దావోస్ వెళ్లాలని నిర్ణయించింది తానే...
- ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నా...
- ఇప్పుడు ఐటీ అంటే హైటెక్ సిటీ అంటున్నారు
- ఉమ్మడి ఏపీలో సీఎంగా ఉన్నప్పుడు ప్రపంచమంతా తిరిగి కంపెనీలు తెప్పించాను
- ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాళ్లు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు
- మనం ఎక్కడున్నా జన్మభూమి, కర్మభూమికి సేవ చేయాలి
- తయారు చేసిన వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం
- ఎంఎస్ఎంఈలు సృష్టిస్తే ఎంతోమందికి ఉద్యోగాలు వస్తాయి
- జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం..
- ప్రపంచంలో భారత్‌కు బంగారు భవిష్యత్తు ఉంది
- ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతోంది
- 2028 నుంచి జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం
- యువ భారత్ మనకున్న అద్భుత అవకాశం
- జీడీపీ వృద్ధి రేటులో మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో ఉండబోతోంది
- అనకాపల్లి వద్ద 1.35లక్షల కోట్లతో స్టీల్‌ప్లాంట్ రాబోతోంది
- అమరావతితో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను దావోస్‌లో వివరించాం
- సమీప కాలంలోనే భారత్‌కు ప్రపంచవ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడితే.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. దేశంలో మొదటిసారి దావోస్ వెళ్లాలని నిర్ణయించింది తానేనని చంద్రబాబు తెలిపారు. 1997 నుంచి అక్కడికి వెళ్తున్నట్లు చెప్పారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నానని.. రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో పెట్టడమే లక్ష్యమన్నారు. "మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలి. ఇప్పుడు ఐటీ అంటే హైటెక్ సిటీ అంటున్నారు. ఉమ్మడి ఏపీలో సీఎంగా ఉన్నప్పుడు ప్రపంచమంతా తిరిగి కంపెనీలు తెప్పించాను. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాళ్లు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. మనం ఎక్కడున్నా జన్మభూమి, కర్మభూమికి సేవ చేయాలి. తయారు చేసిన వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఎంఎస్ఎంఈలు సృష్టిస్తే ఎంతోమందికి ఉద్యోగాలు వస్తాయి.

**జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం..** ప్రపంచంలో భారత్‌కు బంగారు భవిష్యత్తు ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతోంది. 2028 నుంచి జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం. యువ భారత్ మనకున్న అద్భుత అవకాశం. జీడీపీ వృద్ధి రేటులో మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో ఉండబోతోంది. రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. ఆ సంస్థ రూ.95వేలకోట్ల పెట్టుబడులు పెడుతోంది. అనకాపల్లి వద్ద 1.35లక్షల కోట్లతో స్టీల్‌ప్లాంట్ రాబోతోంది. రూ.1.87లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. గ్రీన్ అమ్మోనియా కూడా కాకినాడ నుంచి ఎగుమతి చేయనున్నాం.

**విశాఖలో గూగుల్ ఏర్పాటు.. గేమ్ ఛేంజర్..** రాష్ట్రంలో 10 పోర్టులు ఉన్నాయి. వాటిని సమగ్రంగా వినియోగించుకోలేకపోతున్నాం. మన వనరులు, ఉత్పత్తి ఇతర ప్రాంతాలకు సరిగా ఎగుమతి చేయలేకపోతున్నాం. కొన్ని చిన్నచిన్న దేశాలు కూడా పోర్టుల ద్వారా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక ఫోరం గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేస్తోంది. అమరావతితో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను దావోస్‌లో వివరించాం. సమీప కాలంలోనే భారత్‌కు ప్రపంచవ్యాప్తంగా స్వర్ణ యుగం రాబోతోంది. విశాఖలో గూగుల్ ఏర్పాటు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. టీసీఎస్ కూడా యూనిట్ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో భవిష్యత్ అంతా పర్యాటకానిదే.

**బిల్‌గేట్స్ సహకారం కోరాం..** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను కోరాం. మిలిందా గేట్స్ ఫౌండేషన్ సహకారానికి విజ్ఞప్తి చేశాం. పెట్టుబడుల కోసం రాష్ట్రంలో ఎకో సిస్టమ్ రూపకల్పన చేస్తున్నాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నా. రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో పెట్టడమే మా లక్ష్యం. మనవాళ్లు ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నాం. 2047 నాటికి అత్యంత ప్రభావిత వ్యక్తులుగా తెలుగువాళ్లు ఉంటారు. ప్రపంచానికి అన్ని సేవలూ ఇవ్వగలిగే స్థాయికి ఏపీ రాబోతోంది.

**విధ్వంసం చేసి గొంతు చించుకుంటున్నారు..** గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. రాజధాని అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయి. పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయి. 2027 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి నీళ్లిస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ.11,457 కోట్లతో రివైవ్ ..2వ పేజీలో

## సాయిరెడ్డి బయటికొచ్చారు..

# ఇక నిజాలు చెప్పాలి

### విజయసాయి.. జగన్‌కు అత్యంత సన్నిహితుడు

జగన్ ఏ పని ఆదేశిస్తే అది చేయడం..ఎవరిని తిట్టమంటే వాళ్లను తిట్టడం అతని పని

- రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా నా బిడ్డల
- విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి సాయిరెడ్డి...
- వైకాపా కార్యకర్తలు, వైఎస్ అభిమానులు ఆలోచన చేయండి
- జగన్.. విజయసాయిని వదిలేశారంటే ఎందుకు?
- సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు బయటకు వెళ్తున్నారు?
- ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారు?
- జగన్ నాయకుడిగా విశ్వసనీయత కోల్పోయారు
- నాయకుడిగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను మోసం చేశారు
- నా అనుకున్న వాళ్లను కాపాడుకోలేకపోతున్నారు
- జగన్ భాజపాకు దత్తపుత్రుడు
- సాయిరెడ్డి బయటకు వచ్చారు.. నిజాలు చెప్పాలి
- గతంలో మీరు చెప్పినవన్నీ అబద్ధాలని మీకు తెలుసు
- వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం
- మిగతా విషయాలు కూడా బయటపెట్టాలి : వైఎస్ షర్మిల



**విజయవాడ:** వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా వ్యవహారంపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. జగన్ విశ్వసనీయత కోల్పోయారు కాబట్టే విజయసాయిరెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. శనివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. "విజయసాయి.. జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ ఏ పని ఆదేశిస్తే అది చేయడం, ఎవరిని తిట్టమంటే వాళ్లను తిట్టడం అతని పని. రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి సాయిరెడ్డి. ఈ అబద్ధాలు జగన్ చెబితేనే అతను చెప్పారు. ఇలాంటి జగన్ సన్నిహితుడు రాజీనామా చేశారంటే చిన్న విషయం కాదు. వైకాపా కార్యకర్తలు, వైఎస్ అభిమానులు ఆలోచన చేయండి. జగన్.. విజయసాయిని వదిలేశారంటే ఎందుకు? సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు బయటకు వెళ్తున్నారు? ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారు? జగన్ నాయకుడిగా విశ్వసనీయత కోల్పోయారు. నాయకుడిగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను మోసం చేశారు. నా అనుకున్న వాళ్లను కాపాడుకోలేకపోతున్నారు. జగన్ భాజపాకు దత్తపుత్రుడు. సాయిరెడ్డి బయటకు వచ్చారు.. నిజాలు చెప్పాలి. గతంలో మీరు చెప్పినవన్నీ అబద్ధాలని మీకు తెలుసు. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం. మిగతా విషయాలు కూడా బయటపెట్టాలి" అని షర్మిల అన్నారు.

## చిన్న పిల్లలపై రాజకీయాలు

# చేయొద్దు

ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నాయి

: హోంమంత్రి అనిత

**విశాఖ :** చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దని హోం మంత్రి అనిత అన్నారు. ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నాయని విమర్శించారు. విశాఖ జువైనల్ హోమ్‌ను ఆమె పరిశీలించారు. రెండు రోజుల క్రితం సిబ్బంది తమను వేధిస్తున్నారని బాలికలు చేసిన ఆరోపణలపై ఇప్పటికే ఆమె నివేదిక కోరారు. వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విశాఖ బాలికల సదన్‌లో మొత్తం 56 మంది బాలికలు ఉన్నారని మంత్రి చెప్పారు. వాళ్ల చదువుతో పాటు వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కొంత మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని.. వారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిది. దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదు. మా బాధ్యత మాకు తెలుసు. సమస్య పరిష్కారం అయినా.. భవిష్యత్తులో ఎలాంటి సమస్య తిరిగి రాకూడదని



ఈరోజు బాలికల సదన్‌ను సందర్శించాను. వైకాపా 'ఎక్స్' ఖాతాలో 80 శాతం అవాస్తవాలే. గత ఐదు సంవత్సరాలు అబద్ధాలతో గడిపేశారు. ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. తప్పు చేసిన వాళ్లకు కచ్చితంగా శిక్ష పడుతుంది. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచేశారు." అని అనిత విమర్శించారు.

సూర్య



# మరో రికార్డ్‌కు అడుగు దూరంలో ఇస్రో..

### 100వ ప్రయోగానికి ముహూర్తం ఫిక్స్..!

**2025లోనూ అస్సల్ తగ్గేదేలే అంటోంది భారతీ అంతరక్షి పరిశోధనా సంస్థ(ఇస్రో). కొత్త ఏడాది ప్రారంభంలోనే మరో చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈ క్రమంలో మరో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. 2025 జనవరి 29న 100వ రాకెట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టింది.**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. స్వదేశీ క్రయోజెనిక్ దశతో కూడిన 100 వ రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. 2025వ సంవత్సరం మొట్ట మొదటి కీలక రాకెట్ GSLV-F15 NVS-02 మిషన్ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. ఈమేరకు ఇస్రో శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. GSLV-F15 భారతదేశ జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (GSLV) 17వ రాకెట్ అని, పూర్తి స్వదేశీ క్రయో స్టేజ్‌తో కూడిన 11వ విమానమని ఇస్రో తెలిపింది. అందులో భాగంగానే ఇస్రో 2025 సంవత్సరంలో మొట్టమొదటి ప్రయోగం జీఎస్ఎల్వీ ఎఫ్15 రాకెట్ ప్రయోగం ఇస్రోకు 100వ ప్రయోగం కావడం ఓ విశేషం. ఈ ప్రయోగం ద్వారా NVS-02 నావిగేషన్ ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌మిషన్ ఆర్బిట్ (GTO) ఆర్బిట్ లోకి విజయవంతం గా పంపేందుకు శ్రీహరికోటలోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత్ అంతరిక్ష ప్రయోగాల కోసం తొలుత అమెరికా, రష్యా దేశాలపై ఆధారపడి అక్కడ తయారుచేసిన ఉపగ్రహాలను 1960 - 1970 మధ్య కర్ణాటకలోని తుంబ రాకెట్ కేంద్రం నుంచి ప్రయోగించేవారు. ఆ తర్వాత 1979లో శ్రీహరికోటలో ఇస్రో ఆధ్వర్యంలో ప్రయోగాలను మొదలుపెట్టిన తొలి ప్రయోగం విజయవంతం కాలేదు. లోపాలను సరిదిద్దుకుని 1980లో ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో ఆ తర్వాత వెనక్కు



చూడలేదు. ఒక్కొక్క అడుగు విజయం సాధిస్తూ నేడు ప్రపంచ దేశాలు ఔరా అనిపించేలా కీలక ప్రయోగాలను చేపడుతోంది. స్వదేశీ అవసరాల కోసం అవసరమైన ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఇతర దేశాలపై ఆధారపడ్డ ఇస్రో, నేడు ఎన్నో దేశాల అవసరాలను తీర్చడంలో అందరిని ఆకర్షిస్తోంది. త్వరలోనే మానవ సహిత ప్రయోగాలకు సిద్ధమవుతున్న ఇస్రో.. తాజాగా మరో రికార్డుకు అడుగు దూరంలో ఉంది. కేవలం కొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉంది. తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్) రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడినప్పటి నుండి ఇస్రో ఎన్నో రాకెట్ ప్రయోగాలకు వేదిక కావడం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 29వ తారీఖున ఉదయం 6 గంటల 23 నిమిషాలకు శ్రీహరికోట నుండి ప్రయోగిస్తున్న జీఎస్ఎల్వీ ఎఫ్15 రాకెట్ ప్రయోగం 100వది. దీంతో ఇస్రో మరో మైలు రాయిని దాటడం భారత దేశానికి ఒక గర్వ కారణం కావడంతో ఇస్రోలో సంబరాలకు ఆరోజు వేదిక కాబోతోంది. 2025 జనవరి 29వ తారీఖున ఉదయం 6గంటల 23 నిమిషాలకు GSLV. ఎఫ్15 రాకెట్ ప్రయోగం ద్వారా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన దాల్చిన NVS..02 (ఎన్ వి ఎస్ జీరో టు) అనే ఉపగ్రహాన్ని 36,000 వేల కిలోమీటర్ల దూరం ఎత్తున ఉన్న నిర్దేశిత కక్ష GTO అర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు షార్ కేంద్రంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ ఉపగ్రహాన్ని కక్షలోకి పంపిన అనంతరం, కక్షలో తిరుగుతూ భారతదేశ నావిగేషన్ వ్యవస్థను విస్తరించడంలో కీలక పాత్ర పోషించనుంది. ముఖ్యంగా ఆర్మీ రంగానికి, సైనిక, నావికా దళాల కార్యకలాపాలకు, వ్యూహాత్మక అనువర్తనాలను ఛేదించడంలోనూ సహాయపడనుంది. అలాగే, భూగోళ నావిగేషన్‌ను మెరుగుపరచడంలోనూ, సముద్రంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళు న్న సమయంలో ఎక్కువ మత్స్య సంపద ఉన్న ప్రాతాలను గుర్తించి వేటకు వెళ్లేందుకు ముందస్తు సమాచారం అందించనుంది. ఈ ఎన్‌వీఎస్-జీరోటూ ఉపగ్రహం ఉపయోగపడనుంది. దీని బరువు 2,250 కేజీలు. సుమారు10 ఏళ్ల పాటు కక్షలో తిరుగుతూ సేవలు అందిస్తుందని ఇస్రో అధికారులు తెలిపారు. ఇస్రో 2024 డిసెంబర్ 30 న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సి60 రాకెట్ ప్రయోగం ద్వారా 99 రాకెట్ ప్రయోగాలు పూర్తి చేసుకున్న ఇస్రో, 2025 జనవరి 29వ తారీఖున 100వ రాకెట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఈ ప్రయోగం విజయంతో ఇస్రో 100 ప్రయోగాలు పూర్తి చేసుకుని రికార్డ్ సాదించనుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జియోసింక్రోనస్ శాటిలైట్ తరహాలో ఇది ఎనిమిదవ రాకెట్ ప్రయోగం కావడం విశేషం. అయితే జీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగ పరంపరలో ఈ ప్రయోగం 17వది కాగా.. GSLV F 15 రాకెట్ ప్రయోగం ఇస్రోకు ఈ ప్రయోగంతో 100వ ప్రయోగం కానుంది. దీంతో ఇస్రో మరో మైలురాయిని దాటనుంది.

## రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో పెట్టడమే లక్ష్యం!!

**(మొదటిపేజి తరువాయి)** ప్యాకేజ్ ఇచ్చింది. విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుంటున్నారు. అమరరాజా లాంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేశారు. సాధారణ పౌరుడికి మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం, తలసరి ఆదాయం పెంచడమే మా లక్ష్యం. **దావోస్ ఒప్పందాలపై దుష్ప్రచారం..** దావోస్‌లో జరిగిన ఒప్పందాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలు, వివిధ దేశాల ప్రతినిధుల సమావేశానికి దావోస్ వేదిక. మూడు రోజుల్లో అందరినీ ఒకే చోట కలిసే అవకాశముంటుంది. ప్రపంచంలో వచ్చే ఆధునిక ఆలోచనలు, ట్రెండ్స్ తెలుసుకునే అవకాశం కలుగుతుంది. మొత్తంగా నెట్ వర్కింగ్ చేసుకోవచ్చు. దావోస్ సదస్సుల్లో ఈసారి గ్రీన్ ఎనర్జీ- గ్రీన్ హైడ్రోజన్, ఏఐ కీలక అంశాలుగా మారాయి" అని చంద్రబాబు అన్నారు.

## నిర్మాణంలో లోపాలుంటే బాధ్యులపై చర్యలు

**: ఎంపీ పురందేశ్వరి**

**రాజమహేంద్రవరం :** మధురపూడి (రాజమహేంద్రవరం) విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ భవన నిర్మాణ పనుల్లో ఇనుప కడ్డీలు ఊడిపడిన నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి



ఘటనా స్థలిని పరిశీలించారు. ఘటనపై అధికారులతో సమీక్షించారు. కూలిన సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. నిర్మాణ పనులు చేస్తున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్ ఎండీ మనో పూసప్పన్, వైఎస్ ప్రెసిడెంట్ కరుబాకరన్, ప్రాజెక్టు డీజీఎం శరవణన్‌లను.. ఘటనపై ఎంపీ నిలదీశారు. ఈ విషయంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడినట్టు చెప్పారు. ఇప్పటికే విమానయాన శాఖ అధికారులు, ఐఐటీ నిపుణుల బృందం విచారణ చేస్తోందని తెలిపారు. నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలు ఉన్నట్టు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## చేజారిపోతోన్న కీలక నేతలు..

### వైసీపీ భవిష్యత్ వ్యూహామేంటి?

**ఏపీలో అధికారం కోల్పోవడం వైసీపీకి పెద్ద దెబ్బ తగలడంతో ఇప్పుడు మళ్ళీ తిరిగి పార్టీకి పునర్ వైభవం రావాలన్న నాటి పరిస్థితులు పార్టీలో కనిపించాలన్న కూటమి ప్రభుత్వ వైఫల్యాల విషయంలో పార్టీ వైఖరిని స్పష్టంగా ప్రకటించాల్సిన తెలియజేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కీలకమైన బిల్లులు పరిపాలనాపరమైన జీవోలు**

ఏపీలో వైసీపీకి మళ్లీ పునర్ వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ అధినాయకత్వం ఆ వైపుగా అడుగులు వేస్తోంది. అందుకు సంస్థగతంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు పార్టీ ప్రతినిధులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. పార్టీ నిర్ణయాలు, విధివిధానాల పట్ల అవగాహన కలిగిన పార్టీ సీనియర్లను, ఏరి కోరి మరి ఎంపిక చేసి వారికి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా శిక్షణ ఇస్తుంది. అందుకు సీనియర్ జర్నలిస్టులు, పరిపాలనాపరమైన అంశాలపై ,అవగాహన కలిగిన కీలక నేతలతో దిశా నిర్దేశం చేస్తుంది. ఇప్పటి వరకు పార్టీ తరఫున తమ వానిని వినిపిస్తూ వచ్చిన వైసీపీ నేతలు ఇకపై పార్టీ అధినాయకత్వ ఆదేశాలతో పార్టీ నిర్ణయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వ నిర్ణయాలు పరిపాలన వైఫల్యాలపై తమ గళం వినిపించబోతున్నారు. అందుకోసం వైసిపి ప్రత్యేకంగా ఏరి కోరి మరి కొందరిని నియమించింది. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా వారికి అవకాశం కల్పించడంతో పాటు ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా వాటిని స్పష్టంగా పార్టీ తరపున వైఖరిని ప్రకటించేలాగా అధికార ప్రతినిధులను సిద్ధం చేస్తుంది. ఏపీలో అధికారం కోల్పోవడం వైసీపీకి పెద్ద దెబ్బ తగలడంతో ఇప్పుడు మళ్ళీ తిరిగి పార్టీకి పునర్ వైభవం రావాలన్న నాటి పరిస్థితులు పార్టీలో కనిపించాలన్న కూటమి ప్రభుత్వ వైఫల్యాల విషయంలో పార్టీ వైఖరిని స్పష్టంగా ప్రకటించాల్సిన తెలియజేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కీలకమైన బిల్లులు పరిపాలనాపరమైన జీవోలు, పథకాల అమలు, వాటితో పాటు రాష్ట్రంలోని పలు సామాజిక వర్గాల విషయంలో తీసుకొచ్చే మార్పులు చేర్పులు తీసుకొచ్చే అంశంలో వైసీపీ తన వైఖరిని తెలియజేయాల్సి ఉంది. ఇప్పటికే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం పునరాలోచన చేయడం వాటిని రద్దు చేయడం మరికొన్నిటిని కొనసాగిస్తున్న నేపథ్యంలో గత ప్రభుత్వాన్ని నాటి టీడీపీ తూర్పార బట్టి అదే విధానాలను అధికారంలో రాగానే మళ్లీ అమలు చేయడం లాంటివి అన్ని సాంకేతికపరమైన అంశాలతో ముడిపడినవి కావడంతో వాటి విషయంలో ఎలా వ్యవహరించాలన్న దానిపై పూర్తిస్థాయి స్పష్టతను ఇవ్వడంతో పాటు కోటమి ప్రభుత్వాన్ని ఎండగట్టేలాగా తమ పార్టీ నేతలను కార్యకర్తలను సిద్ధం చేసుకుంటుంది వైసీపీ. నిన్న మొన్నటి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాల విషయంలో సోషల్ మీడియాను మాత్రమే నమ్ముకోవడం పార్టీ సీనియర్లు ప్రభుత్వ వైఫల్యాల విషయంలో నోరు మెదపకపోవడంతో ఇకపై అటువంటి పరిస్థితి పునరావృతం కాకూడదని వైఎస్ జగన్ భావిస్తున్నారు. అందుకోసం వైసీపీ ఓటమి తర్వాత పార్టీలో కీలక మార్పులు చేర్పులు చేస్తూ పార్టీ గొంతుకగా వినిపించేందుకు కొందరిని ప్రత్యేకంగా ఎంపిక చేశారు. అందుకు రాజకీయ నేపథ్యం పరిపాలనాపరమైన అంశాల విషయంలో పూర్తి అవగాహన కలిగిన వారిని అధికార ప్రతినిధులుగా, రాష్ట్ర పార్టీ కార్యదర్శులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా వైఎస్ జగన్ నియమించారు. వారితో పాటు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియామకాలు చేపట్టిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ వైఫల్యాల విషయంలో సమయం దొరికిన ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా ప్రజా క్షేత్రంలో ఎండగట్టేందుకే కీలకంగా కొందరు నేతలను ఎంపిక చేసుకున్నట్లుగా అర్థమవుతుంది. అందులో భాగంగానే పార్టీ గొంతు వినిపించే ప్రతి ఒక్కరు తమ వానిని ఎలా వినిపించాలి? ఏయే వేదికలపై వినిపించాలి? ఎవరికి చెరువ కావాలి ? అనే అంశాలపై పూర్తిగా స్పష్టతను ఇస్తోంది వైసీపీ.

## ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం.. మరొకరికి ఏసీబీ నోటీస్ జారీ!

ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే, కేటీఆర్ సహా పలువురిని ప్రశ్నించిన ఏసీబీ.. లేటెస్ట్‌గా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఎఫ్ఈవో కంపెనీకి ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఎఫ్ఈవో కంపెనీకి నగదు బదిలీ చేసింది హెచ్ఎండీఏ. అయితే ఏసీబీ నోటీసులకు స్పందించిన ఎఫ్ఈవో సీఈవో.. నాలుగు వారాల సమయం కోరారు. ఏసీబీ దర్యాప్తు చేస్తున్న ఫార్ములా ఈ-రేస్ కేసులో కీలక




పరిణామం చోటుచేసుకుంది. ఏసీబీ డిసెంబర్ 19న ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిని నిందితులుగా చేర్చింది. ఏ1 గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా హెచ్ఎండీఏ అధికారి బిఎల్ ఎన్ రెడ్డిలను నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో నిధులు వెళ్లిన ఎఫ్ఈవో సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని గతంలో అనేకసార్లు బీఆర్ఎస్ న్యాయవాదులు కోర్టులో వాదించారు. వారితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సైతం అనేక సందర్భాల్లో ప్రెస్ మీట్ నిర్వహించిన తరుణంలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎఫ్ఈవోకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. అయితే ఎఫ్ఈవో ను నిందితుల జాబితాలో చేరుస్తారా లేదా సాక్షిగా పరిగణిస్తారా అనే విషయం ఆసక్తిగా మారింది. నిబంధనల ప్రకారం రేస్ నిర్వహించేందుకు చెల్లించాల్సిన డబ్బులను అగ్రిమెంట్‌కు విరుద్ధంగా హెచ్ఎండీఏ చెల్లించిన విషయం తెలిసిందే. అయితే అగ్రిమెంట్ లేకపోయినా చెల్లింపులు ఎవరు చేసిన నిధులు చేరింది మాత్రం ఎఫ్ఈవో సంస్థకే. దీంతో ఈ సంస్థను సాక్షిగా పరిగణిస్తారా లేదా నిందితుల జాబితాలో చేరుస్తారా అన్నదీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ కేసులో మరికొంతమంది సాక్షులను ఏసీబీ విచారిస్తోంది. హెచ్ఎండీఏ లోని పలువురు అధికారుల నుండి ఏసీబీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. వీరితో పాటు గతంలో ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ కోసం అప్పటి ప్రభుత్వం రెండు కమిటీలను సైతం నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు మేనేజింగ్ కమిటీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమిస్తూ జీవోను సైతం జారీ చేసింది. ఆ కమిటీలో ఉన్న సభ్యుల స్టేట్‌మెంట్లను ఇప్పటికే ఏసీబీ రికార్డు చేసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా త్వరలోనే కేటీఆర్ తోపాటు అరవింద్ కుమార్ కు మరో దఫా నోటీసు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఇక తాజాగా ఎఫ్ఈవో సంస్థకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీజన్ 10 నిర్వహణ కోసం సీఎం రేవంత్ రెడ్డిని 2023 డిసెంబర్ లోనే ఎఫ్ఈవో సంస్థ సీఈవో ఆల్బర్టో కలిశారు. జనవరి 16న ఆయనకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. అయితే ఏసీబీ ఇచ్చిన నోటీస్‌కు జనవరి 25న ఆయన రిప్లై ఇచ్చారు. ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యేందుకు తమకు నాలుగు వారాల సమయం కావాలని కోరారు. దీనిపై ఇంకా ఏసీబీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు అరుదైన గౌరవం..

### ఆ బొమ్మలతో రిపబ్లి డే శకటం..

**అంకుడు కర్రలు సహజసిద్ధ రంగులు అద్ది తయారు చేసే ఏటికొప్పాక లక్క బొమ్మలకు ఇప్పుడు మరో అరుదైన గౌరవం దక్కింది.. ఇక్కడి కళాకారుడు రూపొందించిన బొమ్మల సమూహం నమూనా గణతంత్ర దినోత్సవ శకటంగా మారింది. ఆంధ్రప్రదేశ్ తరపున ఢిల్లీలో ప్రదర్శన చేయబోతోంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ఆ రాష్ట్రంలో మహాకుంభమేళాకు ప్రచారం కల్పించేలా ఓ శకటం రూపొందించింది.**

ఢిల్లీ కర్తవ్య పథ్ లో 76వ గణతంత్ర దినోత్సవ పరేడ్ ఈసారి ఏపీకి ప్రత్యేకత. దాంతోపాటు అనకాపల్లి జిల్లాలోని ఏటికొప్పాక లక్క బొమ్మల కళాకారులకు అరుదైన





గుర్తింపు. ఎందుకంటే 16 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు.. 10 కేంద్ర ప్రభుత్వ శాఖలో పాల్గొనే గణతంత్ర దినోత్సవ పరేడ్ లో ఏపీ తరపున ఏటికొప్పాక లక్క బొమ్మల శకటం పాల్గొంటుంది. ఇందులో వివిధ రాష్ట్రాల్లో తమ శకటాలను వేరువేరు రూపాల్లో ప్రదర్శిస్తారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ఆ రాష్ట్రంలో మహాకుంభమేళాకు ప్రచారం కల్పించేలా ఓ శకటం రూపొందించింది. అలాగే ఏపీ తరపున ఏటికొప్పాక లక్క బొమ్మల నమూనాతో శకటం ప్రదర్శించబోతున్నారు. వాస్తవానికి శతాబ్దల చరిత్ర కలిగింది ఏటి కొప్పాక లక్క బొమ్మలు. అంకుడుకరణ ఉపయోగించి చేతితో బొమ్మలు తయారుచేయడం ఇక్కడి ప్రత్యేకత. వాటికి సహజ సిద్ధ రంగులు అద్ది లక్క పెట్టి ఈ బొమ్మలకు జీవం పోస్తుంటారు అక్కడి కళాకారులు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనసు కూడా గెలుచుకున్నాయి ఈ బొమ్మలు. మనకి బాత్ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2017లో ఈ బొమ్మలకు జిఐ విశిష్ట గుర్తింపు కూడా దక్కింది. ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలకు ప్రత్యేక ఉంది. పర్యావరణ ఫ్రెండ్లీగా ఉండడంతోపాటు చిన్నపిల్లలు ఆడుకున్న ఎటువంటి హాని చేయని విధంగా ఉంటాయి. రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొంటున్న ఏటికొప్పాక లక్క బొమ్మల శకటానికి ఒక ప్రత్యేకత ఉంది. శకటంపై ఆదిదేవుడు విగ్నేశ్వరుడు, తిరుపతి వెంకటేశ్వర స్వామి తో పాటు పల్లె వాతావరణం అన్ని ప్రతిబిపించేలా బొమ్మలు, హిందూ సంప్రదాయంలో జరిగే వివాహ వేడుక వధూవరులు.. పురోహితుడు, సన్నాయి మేళం, వీణలు, హరిదాసు ఇతర దేవతామూర్తులతో రూపొందించారు. వాస్తవానికి ఇది ఒక కళాకారుడు రూపొందించిన అద్భుతమైన బొమ్మల సమూహం. ఎలమంచిలి మండలం యువ కళాకారుడు గొరసా సంతోష్కుమార్ ఈ నమూనాను తయారు చేశారు. ఏడో తరగతి వరకు చదువుకున్న సంతోష్.. పేరెంట్స్ హస్త కళాకారులు. వారి నుంచి నేర్చుకున్న హస్తకళకు పదును పెట్టి మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా అద్భుతమైన బొమ్మను తయారు చేశాడు. సంతోష్ చేసిన బొమ్మల సమూహాన్ని నమూనాగా.. రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపింది. అంకుడు కర్రతో తయారు చేసిన బొమ్మల నమూనాతో శకటాన్ని తయారు చేయించి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి ప్రతిపాదించారు. ఆ నమూనా శకటానికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో.. సంతోష్ కుమార్ ప్రతిభకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. డిల్లీ గణతంత్ర వేడుకలకు ఏటికొప్పాక బొమ్మల నమూనా ఎంపిక కవాడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతోష్ ను అభినందించారు. ' ఏటికొప్పాక బొమ్మలకు గుర్తింపు లభించడం మా కళాకారులకు లభించిన అరుదైన గౌరవం. హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా దేవతామూర్తులు హిందూ వివాహ వేడుక పల్లె వాతావరణం తో ఈ బొమ్మల నమూనా తయారు చేశా. ప్రధానమంత్రి మోదీ మన్ కి బాత్ లో కూడా లక్క బొమ్మల కోసం ప్రస్తావించడం ఆనందంగా ఉంది. బొమ్మల తయారీకి కలప సమస్య కోసం ఆ డిప్యూటీ సీఎంకు వివరించారు. ఆయన ప్రత్యేకంగా చొరవ చూపి అంకుడు చెట్లను పెంచేలా అటవీ శాఖ అధికారులకు డైరెక్షన్స్ ఇస్తామన్నారు.' అని టీవీ9 తో అన్నారు కళాకారుడు సంతోష్.

## ఏపీ సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ గిఫ్ట్..

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ ఒక బహుమతి ఇచ్చారు. గిఫ్ట్ ఇచ్చిన తన ప్రియ మిత్రుడు బిల్‌గేట్స్‌కు ధన్యవాదాలు తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈమేరకు బిల్‌గేట్స్‌పై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇది ఒక అంతర్‌దృష్టి పూర్వక, ప్రేరణాత్మక పఠనం అవుతుందన్నారు. బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.**

మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్, ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ తనకు తన 'సోర్స్ కోడ్' బుక్ బహుమతిగా ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



తెలిపారు. కాలేజీని వదిలి మైక్రోసాఫ్ట్ సంస్థను ఎలా ప్రారంభించారు? ఆయన జీవనయాత్రనకు సంబంధించిన అనుభవాలు, పాఠాలను ఇందులో పొందుపరిచారని పేర్కొన్నారు. ఈ పుస్తకం చాలా మందికి స్ఫూర్తినిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్ గేట్‌కు ఆల్ ది బెస్ట్ తోపాటు కృతజ్ఞతలు చంద్రబాబు తెలిపారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఎకానమీ ఫోరమ్ సదస్సులో వీరిద్దరూ భేటీ అయిన సంగతి తెలిసిందే..! బిల్‌గేట్స్‌కు ధన్యవాదాలు తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈమేరకు బిల్‌గేట్స్‌పై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. 'నా ప్రియ మిత్రుడు బిల్‌గేట్స్ తన రాబోయే పుస్తకం 'సోర్స్ కోడ్'ప్రతిని నాకు అందజేసినందుకు ధన్యవాదాలు' అని చెప్పారు. 'ఈ పుస్తకం ఆయన జీవనయాత్రను తెలియజేస్తుంది. ఇది ఒక అంతర్‌దృష్టి పూర్వక, ప్రేరణాత్మక పఠనం అవుతుంది' అంటూ బిల్‌గేట్స్‌కు తన శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లో వేట కొనసాగించారు సీఎం చంద్రబాబు. మూడ్రోజుల పాటు పలు కంపెనీల ఛైర్మన్లు, సీఈవోలతో సమావేశమయ్యారు చంద్రబాబు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరపారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, పెట్రోనాస్, పెప్సికో ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్‌తో భేటీ అయ్యారు. గతంలో వీరికి ఉన్న అనుబంధాన్ని మరోసారి పంచుకున్నారు. మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావల్సిందిగా బిల్ గేట్స్‌ను ఏపీ సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు తన జీవిత ప్రయాణానికి సంబంధించిన పుస్తకాన్ని సీఎం చంద్రబాబుకు అందజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...
# జాతీయ ఓటర్ల దినోత్సవం

**గుంతకల్లు జనవరి 25 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల రాజనీతి శాస్త్ర విభాగము ఎస్.దేవి






చైతన్య మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధిపతి నీలం నారాయణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరములు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాల ని, విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.తిమ్మప్ప మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని అన్నారు. గ్రామీణ పురసేవా సంస్థ ఎన్జీవో పారా లీగల్ వాలంటీర్ లాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్లు డాక్టర్ జనార్ధన శాస్త్రి, డాక్టర్ గోపీనాయక్, రవి శంకర్ శర్మ, గ్రామీణ పురసేవ సంస్థ అధ్యక్షులు ఆర్ అనిల్ కుమార్ మరియు మెంబర్ బసవరాజు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా ఓటర్స్ డే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం ముగిసింది.

# చాగల్లులో జాతీయ ఓటరు దినోత్సవం



**చాగల్లు జనవరి 25 సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరు ఓటును కుల, మత ప్రాంత రహితం అంటు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటును ఉపయోగించుకోవాలని తహశీల్ధార్ ఎం. మెరికమ్మ అన్నారు శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా చాగల్లు లోని ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భముగా తహశీల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ ఓటర్స్ దొంగ గంగాజలం మరియు మేక పాపయమ్మ తదితరులను ఘనంగా సత్కరించారు .

## మండలంలో యూనివర్సల్
# ఇమ్యూనైజేషన్ కార్యక్రమం

**ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్**

**బుక్కరాయసముద్రం జనవరి 25 సూర్య న్యూస్ :** మండలంలోని మూడో-వ సచివాలయంలో నందు వీరభద్ర కాలనీ లో యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమం





నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు అనంతరం అక్కడ ఉన్న గర్భవతులకు మరియు పాలిచ్చు తల్లులకు వ్యాధి నిరోధక టీకాల పైన ప్రత్యేక అవగాహన కల్పించి చిన్నపిల్లల మరణాలు మాతృ మరణాలు వ్యాధినిరోధక టీకాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయడం యువిన్ యాప్ మరియు కిల్కారి ఫోన్ కాల్స్ పైన ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగింది ఆరు నెలల నుంచి 5 సంవత్సరంల లోపు పిల్లలకు ఇచ్చే ఐరన్ సిరప్ పైన ఆరా తీశారు వ్యాక్సినేషన్ లో కోల్డ్ చైన్ ఓపెన్ వెల్ పాలసీ తప్పక పాటించాలని తెలియజేశారు. వాక్సినేషన్ కోసం వచ్చే ప్రతి గర్భవతి బాలింతలు తప్పనిసరిగా ఎం సి పి కార్డు తీసుకొని ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ తెచ్చుకోవాలని తెలిపారు అలాగే వ్యాక్సినేషన్ అయిన తర్వాత సర్టిఫికెట్ వారు సొంతంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు . ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రహ్మణ్యం, మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ జ్యోతి, మహిళా ఆరోగ్య కార్యకర్త పుష్పలత, ఆశ కార్యకర్త కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జనవరి 25 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని ఈ మధ్యకాలంలో గొర్రెలను,నాటు కోళ్లు పోషించుకుంటున్న రైతులు,కురుమ గొల్ల





నర్సంగుల వీరన్న కు చెందిన గొర్రెలు వీధి కుక్కల దాడిలో 15 మృతి చెందాయి. అలాగే కొత్త సోమిరెడ్డి ఇంటి ఆవరణలో పెంచుకుంటున్న 60 నాటు కోళ్ల ను పిచ్చి కుక్కలు దాడిలో చనిపోవడంతో,ఆ రైతులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం వారి కుటుంబాలను పరామర్శించి జరిగిన నష్టం పై ఆరా తీశారు.వారికి ప్రభుత్వం తరఫున ఏమైనా సబ్సిడీ ద్వారా సహాయం అందించగలమా, లేదా.. అని అధికారులు అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుక్కల నిర్మూలనకు కావలసిన జాగ్రత్తలు పాటిస్తూ, వాటి సస్యరక్షణ చర్యలు చేసే విధంగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, మండల అధ్యక్షుడు మండా నాగరాజు, తిరుమల ప్రభాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, సూరం సుధాకర్ రెడ్డి,వెంకటపతి,వేల్పుల శ్రీనివాస్,నర్సయ్య, వీరస్వామి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి : జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి

**తుగ్గలి జనవరి 25సూర్య న్యూస్**







మహిళలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ ఇంచార్జి జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి తెలిపారు. శనివారం ఎంపీడీవో సమావేశ భవనంలో పత్తికొండ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ప్యానల్ అడ్వకేట్ సురాజ్ నబి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పత్తికొండ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల్లో మార్పు రావాలని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళలు బాగా చదువుకుని తమ కాళ్ళమీద తాము నిలబడాలని తెలిపారు. భారత రాజ్యాంగం మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చిందని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు మహిళలు వెంటనే పోలీస్ స్టేషన్ ఆశ్రయించాలని, అక్కడ న్యాయం జరగకపోతే స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ లో అధికారులను సంప్రదించాలని తెలిపారు. డబ్బులు పెట్టి అడ్వకేట్లను పెట్టుకోలేని సమక్షంలో ఒక తెల్ల పేపర్ మీద రాసి ఇస్తే మండల న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చని సూచించారు. అలాగే తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో విశ్వ మోహన్, సీనియర్ న్యాయవాది కాశీ విశ్వనాథ్, ఎస్సై కృష్ణమూర్తి, సిడిపిఓ లలిత లు మాట్లాడారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి వచ్చిన కిట్లను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగరాజు, వెలుగు ఏపీఎం రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమిత్రమ్మ, అంబిక, నాగేశ్వరమ్మ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది రాఘవేంద్ర, ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాల కార్యక్రమం ప్రారంభం

**చర్ల జనవరి 25 సూర్య న్యూస్ :** దక్షణ అయోధ్యగా పిలిచే భద్రాచలం శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించేందుకు గోటి తలంబ్రాలు వలిచే





కార్యక్రమం శనివారం చర్లలోని శ్రీ సీతా రామచంద్ర లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రారంభమయింది. ధర్మ జాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ ప్రముఖ్ మెందు సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు ప్రసన్న, చర్ల మండల హరికాలిక కార్యకర్త కూరపాటి వీర్రాజు ఆధ్వర్యంలో 40 మంది భక్తులు 11 కేజీల దాన్యంను గోటితో వలిచి స్వామివారికి తలంబ్రాలను తయారు చేయనున్నారు. ఈ క్రార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు శేశెట్టి సాంబయ్య ప్రారంబించి భక్తులకు దాన్యం అందచేసారు. భద్రాచలం శ్రీ సీతారాముల స్వామి వారి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన పిదప బాద్యులు ఈ దాన్యం ను చర్లకు తీసుకు వచ్చారు. ఆయా ఆలయ కమిటీల ఆద్వర్యంలో భక్తులచే గోటి తలంబ్రాలను తయారు చేయనున్నట్లు బాద్యులు వెల్లడించారు. ఏప్రెల్ 6న జరగబోయే స్వామి వారి కళ్యాణం సందర్భంగా మార్చి 14 వ తేదీ వసంతోత్సవం రోజున గోటి తలంబ్రాలను చర్ల నుండి పాదయాత్రగా వంద మందికి పైగా భక్తులు భద్రాచలం చేరుకొని ఆలయ కార్యనిర్వాహన అదికారి రమాదేవికి అందచేయనున్నారు. శనివారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పెద్దాడ ఆశాలత, పాశికంటి శ్రీదేవి, మచ్చా వీర్రాజు, దల్లి సత్యనారాయణ రెడ్డి, అయ్యంగిరి నాగేశ్వరరావు, గోరంట్ల వెంకటేశ్వరరావు, కేతన చక్రపాణి, నీలి శారద, కేతన మంగతాయారు, చింతూరి సరోజినీ పాల్గొన్నారు.

# మేడ విజయ్ శేఖర్ రెడ్డికి సత్కారం



**నందలూరు జనవరి 25 సూర్య న్యూస్ :** చెన్నయ్య గారి పల్లి తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి గారి స్వగ్రామంలో రాజం పేట మండలం గుండ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం నాయకుడు ముమ్మడి వేణుగోపాల్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మౌల, నందలూరు గ్రామానికి చెందిన పల్లె నాగయ్య, మర్యాదపూర్వకంగా మేడ విజయ్ శేఖర్ రెడ్డి గారిని శాలువా తో సత్కరించినారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలు
# అమలు చేయాలి

**కొవ్వూరు జనవరి 25 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందంటూ పీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం థాలి బజావ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భముగా జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి




ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల పీసీసీ నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, మేడవరపు భద్రం దొర, సత్యనారాయణ పాల్గొన్నారు .

## శ్రీకృష్ణ దేవరాయ కళాశాలలో
# జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం

**గోరంట్ల జనవరి 25 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలల్లో సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపల్స్



విజయలక్ష్మి భక్తవత్సలం ల అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి మరియు బాల మోహన్ గార్ల పర్యవేక్షణలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పుస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడూ ఓటు నమోదు చేసుకోవాలని, దేశ భవిష్యత్తును ఉన్నతమైన సంస్కరణలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాన్ని ప్రజా స్వామ్య బద్దంగా ఎన్నుకునేందుకు ఓటు హక్కును వజ్రాయుధంగా మలుచుకోవాలని తెలియజేసారు. ఓటు హక్కు మనందరి బాధ్యత, కనుక ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకుని ఎన్నికలలో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## చిన్న ఉద్యోగం కోసం హత్యలకు పాల్పడటం
# ఎంతవరకు సమంజసం..!

**ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న మృతి బాధాకరం - నిందితులకు మరణశిక్ష విధించాలి**

**వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్**

**ఆలూరు (రూరల్ )జనవరి 25 సూర్య న్యూస్:** ఒక చిన్న ఉద్యోగం కోసం ఆ వ్యక్తినే వేటకొడళ్ళతో అతి కిరాతకంగా చంపటం ఎంతవరకు సమంజసం అని వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న మృతదేహాన్ని సందర్శించి, బాధాతప్త హృదయాలతో కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు. అయితే కుటుంబ సభ్యుల రోదన ఆమెను కలచివేసింది. దీంతో ప్రభుత్వం ఓ చిన్న ఉద్యోగం కోసం ఇలాంటి హత్యలకు పాల్పడటం సిగ్గుచేటని, ఈ హత్య వెనుక ఉన్న కిరాతకులను కచ్చితంగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆమె ప్రభుత్వ అధికారులను, పోలీసులను కోరారు. అంతేకాకుండా దీని వెనుక ఉన్న పాత్రధారులు సూత్రధారులు ఎవరనేది అటు పోలీసులకు, ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్కు, పార్టీ పెద్దలకు, కూటమి ప్రభుత్వ నాయకులకు సైతం తెలుసని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. అసలు ఉపాధి హామీ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కురువ అంగడి ఈరన్న ఎంతో మంచి వ్యక్తిని ఆయనకు, పార్టీలకు సంబంధమే లేదని





అయితే అలాంటి వ్యక్తిని మా ప్రభుత్వం వచ్చింది నీవు ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా చేయాలని బలవంతం చేయటం చూస్తుంటే, అసలు ఉపాధి హామీ పథకాన్ని అందులో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఈ విధంగా ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు ఇలాంటి ఒత్తిడులకు పాల్పడి మారణ హోమాన్ని సృష్టించటం దారుణ ఘటనగా గుర్తిస్తూ, మునుముందు కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పలు ప్రభుత్వ శాఖల్లో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న వారందరికీ కూడా ఉద్యోగ భద్రతను ప్రభుత్వం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే నారా లోకేష్ రెడ్ బుక్ చేతబట్టి అవినీతి రహిత పాలన చేస్తున్నామని ప్రగల్బాలు పలికే, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనిత ప్రస్తుతం జరిగిన సంఘటనకు వారు ఏం సమాధానం ఇస్తున్నారో అది కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మరణించిన కురువ అంగడి ఈరన్న కుటుంబానికి ఆ లోటును ఎవరు పూడుస్తారో తెలియజెప్పాలని, ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితులను, వెనుక ఉన్న సూత్రధారులు పాత్రధారులను సైతం ఉరి శిక్ష వేశేలా పోలీసులు చర్యలు చేపట్టి మృతిని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, కోటి రూపాయల ఎక్స్గ్రేషియాను ప్రకటించాలని, అతిథులకు న్యాయం జరిగేంత వరకు తాము బాధిత కుటుంబానికి అండగా ఉంటామని దీనిపై పోరాటం కూడా సాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి, వైకాపా సీనియర్ నాయకులు కృష్ణ మోహన్, అరికెర వీరేష్, వైకాపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ హత్య అమానుషం


**దేవనకొండ జనవరి 25 సూర్య న్యూస్:** ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ హత్య అత్యంత అమానుషమైన చర్యని ప్రజాస్వామ్యంలో హింసకు తావు



లేదని ఈ దుశ్చర్య కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఫ్యాక్షన్ నుండి సామాన్య ప్రజానీకం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని వ్యవసాయము, కాయ కష్టం చేసి తమ బతుకుతున్న వేల అధికార దాహంతో హత్యలకు పాల్పడడం అమానుషమని పేర్కొన్నారు ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు, డీలర్లపై మార్పిడికి అధికారంలోకి వచ్చిన పార్టీలు తమ హక్కుగా భావిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని నిజంగా వారు ఎవరైతే వాళ్ళ గ్రామాల్లో ప్రజానీకానికి అందుబాటులో ఉండరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోరు లేక అవినీతికి పాలుపడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చు గానీ అధికారం ఉంది అటువంటి అధికారం అండతో ఇలాంటి ఘటనలకు పాల్పడితే భవిష్యత్తులో ఇవి కొనసాగే అవకాశం ఉందని గ్రామీణ ప్రాంతాల్లో అశాంతి నెలకొంటుందని పేర్కొన్నారు కావున అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ బండారి వీరన్న హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తద్వారా ఆయా శాఖల్లో పని చేస్తున్న వారికి భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ భాష, అశోక్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి సామూహిక కళ్యాణాలు

**పెదపూడి జనవరి 25సూర్య న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు కొలుచుకునే శ్రీ వెంకటేశ్వర స్వామికి పెదపూడి కి చెందిన వైశ్య కులస్తులు 50 మంది దంపతులు






సామూహిక కళ్యాణాలు జరిపించుకున్నారు. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏకాదశి పర్వదినమున సామూహిక కళ్యాణాలు జరగడం ఇదే ప్రథమం. కాకినాడ జిల్లా అన పర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామంలో శ్రీఅలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఏకాదశి సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున సప్తనధీ జలాభిషేకాలు, పంచా మృతాభిషేకములు,పూలతో స్వామివారికి అలంకరణ, అమ్మవారికి కుంకుమ పూజలు పెదపూడికి చెందిన చందువోలు సూర్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులు స్వామివారి కళ్యాణం చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి రఘుమాచార్యులు మాట్లాడుతూ ఏకాదశి పర్వదినమున స్వామివారి కల్యాణ మహొత్సవమును జరిపించుకోవడం వల్ల ఆయా కుటుంబాలలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంపదలతో తులతూగుతారని తెలిపారు.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గొల్లల మామిడాడ గ్రామంలోని సూర్యనారాయణపురంలో గుమ్మడికాయలో వెలసిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణంలో ఆచరించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చినా... పూజారి వరమీయ డెమో..!

**మహానంది. జనవరి 26 సూర్య న్యూస్** దేవుడు వరమిచ్చినా ...పూజారి కరుణించడం లేదని నానుడి మహానంది దేవస్థానంలో పనిచేసే సిబ్బందికి వర్తిస్తుంది అనేది



నగ్నసత్యంగా మారింది. మహానంది దేవస్థానంలో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగులకు రావాల్సిన పాత బకాయిలు విడుదల చేసినట్లు ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం రోజే మహానంది దేవస్థానం పరిధిలో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగులకు రావాల్సిన అరియర్స్ , ఇంక్రిమెంట్లు మరియు సెలవు జీతాలు విడుదల చేశామని ప్రకటించారు. సంబంధిత మొత్తాన్ని వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అయితే నేటికీ కూడా ఏ ఒక్కరి అకౌంట్లో కూడా జమ కాకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారి మీడియా సమావేశంలో ఉద్యోగుల భద్రత ముఖ్యమని పెండింగ్ బిల్లులు మొత్తం జమ చేస్తున్నట్లు పేర్కొన్న ఒకరిద్దరు సిబ్బంది వీటికి సంబంధించిన ఫైళ్లను పక్కన పెట్టినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇంతకు ఆ ఉన్నతాధికారికి తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా అనేది తేలాల్సి ఉందని ఉద్యోగుల్లో గుసగుసలు వినవస్తున్నాయి. ఆలయ అధికారి మీడియా ముందు తప్పించుకోవడానికి అలా పేర్కొన్నారా లేక క్రింది స్థాయి సిబ్బంది ఆ అధికారిని పక్కదో పట్టిస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

# పశు ఆరోగ్య శిబిరాలు



**దేవరపల్లి జనవరి 25 సూర్య న్యూస్** మండలంలో చిన్నాయగూడెం గ్రామంలో పరిమి గంగాధర్ గోడౌన్స్ దగ్గర పశుసంవర్ధక శాఖ & జిల్లా పశు గణాభివృద్ధి శాఖ సంయుక్తంగా మెగా ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు దీనిలో భాగంగా పశువులకు మందులు పంపిణీ చేశారు అనంతరం దూడల ప్రదర్శన పెట్టి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య కారి శ్రీనివాసరావు డాక్టర్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ దేవరపల్లి మండలం పశు వైద్యాధికారి డాక్టర్ శామ్యూల్ పశు వైద్య సిబ్బంది గ్రామ సర్పంచ్ నాయకులు పాడి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం

### గుత్తి కోటను అందరూ సందర్శించండి

### రెండువేల సంవత్సరాల చరిత్ర.. 101 బావులు పురాతన శిలాశాసనాలు

### గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై .రాజశేఖర్ రెడ్డి

**గుంతకల్లు/గుత్తి జనవరి 25 సూర్య న్యూస్ :** జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా గుత్తి పట్టణంలోని మహాత్మ జూనియర్ కళాశాల లో గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అద్భుతమైన పురాతనమైన గుత్తి కోటను అందరూ సదర్శించండి అని గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్ రెడ్డి అన్నాడు.కోటపైన గుర్రపు ఏనుగు సాలలు ,రానివాసాలు, రంగ మంటపాలు ఉన్నాయన్నారు. అతిపొడవైన కోటగొడ కోట చుట్టూ అనేక రాతి నిర్మాణాలు ఉన్నాయి. దేశంలోనే అతిపురాత నమైన అద్భుతమైన కోటల్లో గుత్తి కోట ఒకటని కోటపైన మహాసామ్రాజ్యమే ఉండేదని పూర్వం రాజులు టిప్పు సుల్తాన్ శ్రీకృష్ణ దేవరాయలు వంటివారు పరిపాలించారన్నారు. కోటపైన ఎన్నో విశేషాలతో కూడిన అనేక కట్టడాలు, రహస్య స్వరంగాలు, రానివాసాలు, ధాన్యగారాలు పురాతన దేవాలయాలు రాతి శిలాఫలకాలు



సైనికుల పహారా కట్టడాలు కలలను ప్రోత్సహించే రంగ మంటపాలు అనేక బూరుజులు విబిన్న కట్టడాలు ఇప్పటికి ఉన్నాయన్నారు.ఇక్కడ పూర్వం ఒకానొక రాజధాని నగరంగా ఉండేది దీన్ని గౌతమిపురి పేరుతో పిలిచేవారు.పూర్వం రాయలసీమ లో వజ్రాలు వైడూర్యాలు రాసులుగా పోసి అమ్మేవారన్నారు. ఇప్పటికే గుత్తి దగ్గరలోని జొన్నగిరి లో బంగారు గనుల నిక్షేపాలు వెలికితిస్తున్నారు. వర్షాకాలంలో కూడా వజ్రాలు చుట్టుపక్కల పల్లెల్లో విరివిగా దొరుకుతూన్నాయి. అలానే వజ్రకరూర్ దగ్గర వజ్రాల కర్మాగారం ఉంది ఇది దేశంలోనే ఎక్కడ లేదు కేవలం ఇక్కడే ఉంది ఇక్కడ వజ్రాల పరిశోధనలు ఇప్పటికి జరుగుతుంటాయి. ఇంతటి ఘన చరిత్ర మన రాయలసీమ సొంతం అన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, తిమ్మారెడ్డి, హుస్సేన్ పిరా, ప్రిన్సిపాల్ లతాదేవి ధనుంజయ రెడ్డి, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ & ఎన్ఎండి ఫిరోజ్‌పై వైసిపి పేటీఎం బ్యాచ్ చేసే అసత్య సోషల్ మీడియా ప్రచారాలు చేస్తే

# సహించేది లేదు

### 19 వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్

**నంద్యాల జనవరి 25 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ & మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ & జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎన్ఎండి ఫిరోజ్ పై



కొద్ది రోజులుగా కొందరు వైసిపి పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే సహించే ప్రసక్తి లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు 19వ వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్ పత్రిక ప్రకటన తెలిపారు,వారు మాట్లాడుతూ గత 4 రోజుల కిందట నందమూరి నగర్ & వైఎస్ఆర్ నగర్ పర్యటనలో భాగంగా మంత్రి ఫరూక్ మాట్లాడిన మాటలను వక్రీకరించి లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చెబుతూ మరి కొందరు యువ నాయకులు ఎన్ఎండిఫిరోజ్ పై కబ్జాలు చేస్తున్నారని అసత్యమైన ఆరోపణలు చేస్తున్న వైసిపి పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టడం చాలా హేమమైన విషయం అన్నారు ,అసలు అక్కడ ఏం జరిగిందో తెలియకుండా ఏం మట్లాడుతున్నారో చెప్పకుండా కుల ప్రస్తావన తీసుకొని రావడం దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నామని ,కొందరు వైసిపి పేటీఎం బ్యాచులు కావాల్సినే మంత్రి ఫరూక్ పేరును చెడు చేయాలని ఉద్దేశంతో వైసిపి చెందిన నేతలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. పనిచేసేవారిని ఎలా అయితే మెచ్చుకుంటారో ,పని చేయని వారిని పనిచేయలేదని చెబుతారు అన్నారు.. దీనికి కుల ముసుగు తొడిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి ఏమిటని హెచ్చరించారు ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే పోలీసు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## వృద్ధురాలికి అన్ని తామై అంత్యక్రియలు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు జనవరి 25 సూర్య న్యూస్ :** గవర్నమెంట్ హాస్పిటల్ నందు పార్వతమ్మ అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి మూడు



రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,సెక్రటరీ నరేంద్ర,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్షుమ్మ ,సుమన్ బాబు,శ్రీరామ్,రమేష్, ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

### విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు

# వెంటనే పరిష్కరించాలి

**దేవరపల్లి జనవరి 25 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ క్యాలెండర్ ను ఏలూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్





కృష్ణ జంగారెడ్డిగూడెం ఏటిఓ చంద్రయ్య ఎస్ టి ఓ చినబాబు ఆవిష్కరించారు. జంగారెడ్డిగూడెం అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బండి సూర్య ప్రకాశ రావు దేవరపల్లి మండలం గౌరవ అధ్యక్షులు కేశిరాజు సీతారామయ్య అధ్యక్షులు పప్పు వెంకట రామారావు ప్రధాన కార్యదర్శి ఈడుపుగంటి నాగేశ్వరరావు హాజరయ్యారు. విశ్రాంత ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్య లను సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్యప్రకాశ రావు మాట్లాడుతూ 2018 జూలై తరువాత మరణించిన విశ్రాంత ఉద్యోగులకు రావలసిన డి ఆర్, పిఆర్సి బకాయిలను వారి వారసులకు వెంటనే చెల్లించాలన్నారు. ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ పి పి ఓ లో నమోదు చేయాలన్నారు. పి పి ఓ లో ఉన్న తప్పులను సరి చేయాలన్నారు. 2022 పి ఆర్ సి కన్సొలిడేటెడ్ సర్టిఫికెట్ను విశ్రాంత ఉద్యోగులు అందరికీ అందజేయాలన్నారు. ఈ హెచ్ ఎస్ కార్డులపై నగదురహిత వైద్యం అందజేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ ఎ టి ఓ, జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను మేము పరిష్కరిస్తామని మిగిలిన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ కు రిప్రెజెంట్ చేస్తామని అన్నారు. ఏటిఓ చంద్రయ్య మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ట్రెజరీ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది.

## రావులపాలెం జొన్నాడ బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని మృతదేహం

**రావులపాలెం జనవరి 25సూర్య న్యూస్ :** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శనివారం రావులపాలెం జొన్నాడ బ్రిడ్జి మధ్యలో గుర్తు తెలియని మగ శవము ఉన్నట్లు సమాచారం రావడంతో సీఐ శేఖర్ బాబు పర్యవేక్షణలో ఎస్సై చంటి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా వ్యక్తి చనిపోయి ఉన్నాడు, సుమారు. 35 నుండీ 40 సంవత్సరాలు,వయస్సు,కలిగిన, 5 అడుగుల 5 అంగుళాలు పొడవు కలిగి ఉన్నాడని ఒంటి





పై. ఎరుపు రంగు షర్టు అపోలో కంపెనీ టీ షర్టు నలుపు రంగు ప్యాంట్. ధరించి ఉన్నాడని తెలిపారు. వివరాలు తెలిసినవారు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించవచ్చని పోలీసులు వివరించారు. మార్చురీ షెడ్ వద్ద ఉంచమన్నారు.

# మిర్చి రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### వైసీపీ నేత దేవినేని అవినాష్

**జగ్గయ్యపేట జనవరి25 సూర్య న్యూస్ :** మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ డిమాండ్ చేశారు. వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో వైసీపీ నాయకులు శనివారం మిర్చి పంటను పరిశీలించారు.ఆరుగాలం పండించిన రైతు మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వాలని, తెగులు సోకిన మిర్చి పంటకి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ,నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ గతంలో జగన్ ప్రభుత్వం మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 49 వేల ఐదు వందల రూపాయలు నష్టపరిహారం అందించింది. రైతుల్ని ఈ ప్రభుత్వ పట్టించుకునే దాఖలాలు లేవని అన్నారు ఇంతవరకి ఆరు మాసాల అవుతున్న పెట్టుబడి సహాయం అందలేదు. పండించిన పంటకి గిట్టుబాటు ధర లేదని అన్నారు.పంటకి కనీస గిట్టుబాటు ధర ఇవ్వాలి.లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి




మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూమిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక రైతుకి పెనుభారం అవుతుందని అన్నారు.నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ మిర్చి పంటకు క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ధర మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం తీసుకోవాలని,ప్రభుత్వం మిర్చి ఎగుమతులు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మిర్చి పంటల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవి కూమార్, రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షులు మార్కపుడి గాంధీ, ఎంపీపీ కొలుసు రమాదేవి, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సొసైటీ అధ్యక్షులు కనగాల రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు రూపుల నాయక్, మాతంగి నాగ బాబు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు చోడవరపు జగదీష్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్ట బత్తుల రామారావు, బెజవాడ శీను, సర్పంచ్లు సాగర్, జ్యోతిబ్రహ్మం, సూరిబాబు,కర్నాటి నారాయణ రెడ్డి, నగేష్, రైతు సోదరులు కార్యకర్తలు వాలంటీర్లు, తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనని ప్రభుత్వానికి తెలియజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆర్టీవో అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థి మృతి

**ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్**

**ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి**

**విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్**

**మంత్రాలయం జనవరి 25 సూర్య న్యూస్** శనివారం రోజు సోవలహల్లి మెన్ రోడ్డు పై ప్రమాదం జరిగి విద్యార్థి మృతి చెందింది విద్యార్థి మృతికి నిరసనగా అఖిల భారత





విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్, ఆధ్వర్యంలో విద్య నగర్ %వాీఖూ% పాఠశాలను బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరేష్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ సుంకేశ్వరి గ్రామానికి చెందిన గొర్రేల ఆంజనేయ %ఔ%/0 గొర్రేల ఈరమ్మ కుమార్తె గొర్రేల అనూష పదవ తరగతి విద్యానగర్ ఎస్ఎంకెవి హై స్కూల్ లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తుంది శనివారం ఉదయం పాఠశాలకు బయలుదేరింది బస్సులు లేక పోవడంతో ఆటోలో బయలుదేరింది కిలోమీటర్ దాటిందో లేదో వెనకనుంచి ఆటో విద్యార్థిని గుద్ధడంతో అక్కడి అక్కడే మృతి చెందింది ఆర్టీవో అధికారులకు నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు ప్రాణాలు పోతున్నాయని, ప్రైవేట్ వాహనాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలపై చూపాలని అన్నారు వెంటనే విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే గాయాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి గ్రామానికి విద్యార్థుల బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం స్పందించి మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని గాయాలు అయిన విద్యార్థులను ఆదుకోవాలని అలాగే గాయాలైన విద్యార్థులకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే అందించాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోక నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### హంద్రీ-నీవా కాలువ సామార్థ్యాన్ని

## పదివేల క్యూసెక్కులకు పెంచాలి

**చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మరవ పనులను పూర్తి చేయాలి**

**మదనపల్లె జనవరి25 సూర్య న్యూస్:** హంద్రీ-నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచి, వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని, హంద్రీనీవా




కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలని, హంద్రీ-నీవా కు సమాంతర కాలువ ప్రారంభించాలని సిపిఐ ఆధ్వర్యంలో శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ జిల్లాల్లో పంట పొలాలకు నికరసాగు జలాలు తీసుకరావాలని, రాయలసీమ జిల్లాల్లో వ్యవసాయం సజీవంగా బ్రతకాలంటే కనీసం 30 శాతం వ్యవసాయ భూమికి సాగునీరు అందించాలన్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000 అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగా లేదన్నారు. కావున వరద కాలంలో ఎక్కువ నీటిని తీసుకోవడానికి వీలుగా పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతామని 2019లో అనంతపురం జిల్లా పామిడి బహిరంగసభలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హంద్రీ-నీవా కాలువ గురించి పట్టించుకోలేదని తెలిపారు. కాలువ వెడల్పు కోసం రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఆందోళనల తర్వాత 2021, జూన్ 7న జీవో నెంబర్ 29 విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం 6,300 సామర్థ్యంతో కాలువ నిర్మాణం చేపడుతామని,అందుకు రూ.6,182 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేసారు. అయితే నిధులు విడుదల చేయకపోవడంతో పనులు జరగలేదని ఆరోపించారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. మదనపల్లి ప్రజల త్రాగునీరు కోసం చిప్పిలి సమ్మర్ స్టోరేజీని ఏర్పాటు చేశారని, కాని రెండు దశాబ్దాలకు పైన గడుస్తున్న కేవలం మరువ పనులు పూర్తి చేయలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారని, కేవలం రూ.15 కోట్లు ఖర్చు చేస్తే సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తి చేసింటే మదనపల్లి ప్రజలకు తాగునీరు అందేవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి కార్యవర్గ సభ్యులు తిరుమల, మాధవ్, సూరి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు మించిన ఆయుధం లేదు

**జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట జనవరి 25సూర్య న్యూస్ :** ఓటుకు మించిన ఆయుధం మరొకటి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని




పురస్కరించుకుని కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ మన భవిష్యత్తును నిర్ణయించే ఓటు మన చేతిలోని ఆయుధమని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం అధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకొన్న సీనియర్ సిటిజన్ లకు మరియు కష్ట పరిస్థితులలో సైతం ఓటును వినియోగించుకున్న దివ్యాంగులకు ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్ దుశ్శాలువాలతో సత్కరించారు. మండల జడ్పిటిసి, ఎంపీపీ, గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న మృతి

# ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**కురువ అంగడి ఈరన్న మృతి పై కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలి - వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి.**

**కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అరికేర ఫీల్డ్ అసిస్టెంట్ మృతి - హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్.**

**నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తాం - ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు రూరల్ జనవరి 25 సూర్య న్యూస్:** జిల్లాలోనే ఆలూరు మండలం అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కురువ







అంగడి ఈరన్న హత్య బాధాకరమైన సంఘటనగా, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించి,బాధిత కుటుంబాన్ని పూర్తిగా ఆదుకోవాలని వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన ఆలూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళు లర్పించారు. వారి వెంట హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,కర్నూలు జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కేంగాటి శ్రీదేవి సైతం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ అరికెర గ్రామంలో ఎక్కడ చూసినా ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న చాలా మంచివాడని ఏ ఒక్కరితోనూ ఎలాంటి చెడు ప్రవర్తన చేసేవాడు కాదని అంటుంటే, అలాంటి వ్యక్తిని కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం అతి కిరాతకంగా మానవీయతను మరచి హత్య చేయటం పట్ల వారు కూటమి ప్రభుత్వం వ్యవహారంపై తీవ్రంగా మండిపడ్డారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఇలాంటి ఘటనలకు పాల్పడటం చూస్తుంటే కూటమి ప్రభుత్వం ఫ్యాక్షన్ కు ఆజ్యం పోస్తుందన్న వాస్తవాలు లేకపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలు చేస్తూ ఇలాంటి ఘటనలకు పాల్పడితే సహించేది లేదని, జరిగిన సంఘటనకు బాధ్యత ఎవరు వహిస్తారో, ప్రభుత్వమే చెప్పాలంటే మండిపడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తాము తామ వంతుగా న్యాయపోరాటం సాగించేందుకు సిద్ధంగా ఉంటా మని ఇందుకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.

**వైకాపా కార్యకర్తలు తిరగబడితే కూటమి నాయకులు తట్టుకోలేరు - ఎమ్మెల్యే విరుపాక్షి.**

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 8 నెలల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగటం బాధాకరమని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. అసలు రాజకీయం అంటేనే ప్రజలకు సేవ చేయటం తప్ప ఇలాంటి దారుణ ఘటనలకు తోడ్పాటు నివ్వటం కాదని, చిన్న ఉద్యోగం కోసం ఓ వ్యక్తిని చంపి ఉద్యోగం కాబట్టుకోవాలనుకోవటం రాజకీయం కాదని ఏదైనా కూడా మంచి మానవత్వంతో సాధించాలని ప్రభుత్వం ఉందన్న గర్వంతో ఏ ఒక్కరూ ఇలాంటి ఘటనలకు పాల్పడరాదని హితవు పలికారు. అంతేకాకుండా తాము కూడా కూటమి నాయకులు చేసే విధంగా చేస్తే కూటమి నాయకులు తట్టుకోలేరని అయితే తమ అధినాయకుడు జగన్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తమకు రాజకీయంతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పాడని అందుకే తాము ఇలాంటి ఘటనలను ప్రోత్సహించకుండా ఉన్నామని తమ అధినాయకుడు చెబితే అప్పట్లో కూటమి నాయకులు ఉండేవారే కాదని, ఒక సామాన్య ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని వీధిన పడేలా చేసిన వారిని విడిచి పెట్టేదే లేదని హెచ్చరించారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియాను ప్రకటించి, వారి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ఆ కుటుంబాన్ని ఆదుకునేంతవరకు తాము పోరాటం సాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా ముఖ్య నేతలు, వైకాపా పార్టీ కార్యకర్తలు, వైకాపా జిల్లా కార్యదర్శి చిన్న ఈరన్న, వివిధ మండల కన్వీనర్ లు కురువ మల్లికార్జున, నాయకులు జనార్ధన్ నాయుడు, కో కన్వీనర్ అరికేర వీరేష్, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు వైకాపా నాయకులు, కార్యకర్తలు , అరికెర గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యంలో...

## ఓటు హక్కు విలువైంది

**మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్**

**మదనపల్లె జనవరి 25 సూర్య న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో విలువైనదని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు




దినోత్సవాన్ని పురస్క రించుకుని బీటీ కళాశాల విద్యార్థులచే సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునన్నారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో ఓటు హక్కు నమోదుకు ప్రత్యేక ఆర్టికల్ రూపొందించిందన్నారు. దేశంలోని పౌరులకు ఓటుహక్కు ఓ ఆయుధమని, ఇంకా ఓటుహక్కు నమోదు చేసుకోని వారు ఆయా పరిధిలోని బిఎల్వోలు, గ్రామ, వార్డు సచివాలయాలల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు. అనంతరం తహసిల్దార్ ఖాజాబీ మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఇక్కడ ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను యువతి, యువకులు, దేశ పౌరులు తెలుసుకోవాలన్నారు. అనంతరం ఓటును మించినది ఏదీ లేదని, నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శేషాద్రి, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

### హత్య కేసును చేదించిన

## కొడవలూరు పోలీసులు

**కొడవలూరు జనవరి 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ సురేంద్రబాబు ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం మిక్లిన్ పేట రోడ్డులో జరిగిన హత్యకేసు



పై రురల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా పోలీసులు హత్యకు పాల్పడ్డ ముద్దాయిలను మీడియా ముందు హాజరుపరిచారు. అనంతరం రురల్ డిఎస్పీ మాట్లాడుతూ ఆస్తికోసం భార్య బిడ్డలే ఆస్తికోసం భార్య బిడ్డలే హత్యకు పన్నాగం పన్ని కిరాయికి ఎనిమిది మందిని మాట్లాడుకుని, భర్త దేవుళ్ళ రమేష్ వ్యక్తిని హతమార్చారని,రురల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు .ఈ సందర్భంగా పోలీసులు హత్యకు పాల్పడ్డ ముద్దాయిలను మీడియా ముందు హాజరుపరిచారు. అనంతరం రురల్ డిఎస్పీ మాట్లాడుతూ ,ఆస్తికోసం భార్య బిడ్డలే హత్యకు పన్నాగం పన్ని కిరాయికి ఎనిమిది మందిని మాట్లాడుకుని హత్య చేశారని అన్నారు, హత్య జరిగిన అతి తక్కువ సమయంలోనే చాకచక్యంగా కేసును చదివించి అదుపులోకి తీసుకున్న సీఐ సురేంద్ర బాబుకు, ఎస్సై కోటిరెడ్డి, విడవలూరు ఎస్సై నరేష్ ,సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక కృషి

**కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం/ కొత్తపేట జనవరి 25 సూర్య న్యూస్ :** పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తరుపున చేయాల్సిన కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉండగా ఆసుపత్రిని ఏ విధంగా అభివృద్ధి చేశానో మరలా అదే విధంగా ఆసుపత్రిని అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా





చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 70 పడకల ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా మారడం బాధాకరం అని మరలా ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే నూతనంగా ఏర్పాటు అయిన ఈ కమిటీ ఆసుపత్రి అభివృద్ధికి,మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు దాతల నుండి అయిదు లక్షల రూపాయల విరాళాలు సేకరించి ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు.వాటిని తగు అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయాలని అలాగే ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తగు సహాయం చేస్తామంటే తమను సంప్రదించాలని కోరారు.అలాగే నేటి సమావేశ తీర్మానంలో పొందుపరిచిన అంశాలను ఆమోదిస్తున్నామని సత్యానంద రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# హత్య రాజకీయాలు చేసే...
# కుటుంబం మాది కాదు

**ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు జనవరి 25 సూర్య న్యూస్ :** హత్య రాజకీయలు చేసే కుటుంబం మాది కాదని గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు ఆలూరు తెలుగుదేశం పార్టీ



ఇన్చార్జిగా కొనసాగానని నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆరాట పడతమే గాని ఆరోజు నుంచి ఈరోజు వరకు ఏ రోజు హత్య రాజకీయాలను ప్రోత్సహించలేదని ఎమ్మెల్యే విరుపాక్షి నిజాలు తెలుసుకొని మాట్లాడాలని వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు మండలం అరికేర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ హత్యను మా కుటుంబం పై నిందల మోపడం సరికాదని.పార్టీ ఇంచార్జి గా నాదగ్గరికి నియోజకవర్గం ప్రజలు వారి కష్టసుఖాలు చెప్పుకోవడానికి నా దగ్గరికి వస్తారని ఎవరో హత్యలు చేస్తే మా మీద నిందలు వేయడం సరికాదని నేను గాని,మా నాన్న ముద్దు బసవన్న గౌడ్, మా తమ్ముడు కుమార్ గౌడ్, నా కుమారుడు గిరి మల్లేష్ గౌడ్ చీమకైనా హాని చేసేకుటుంబం మాది కాదని ఈ హత్యను రాజకీయం చేయొద్దని ఏ విచారణకైనా మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,రఘు ప్రసాద్ రెడ్డి, రామ్నాథ్ యాదవ్,తిమ్మయ్య, ఆంజనయ్య,మీ సేవ రాము,అటికెలగుండు సురేంద్ర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ కర్లపాటి**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 25 సూర్య న్యూస్** నవతరం రాజకీయాల్లోకి రావాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు



పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్స్ డే పురస్కరించుకొని శనివారం స్థానిక అమ్మాణీ కళాశాలలో యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశ భవిష్యత్తును త్వరిత గతిన మార్చగల శక్తి నేటి యువతరానికి ఉందన్నారు. యువతరం సమాజం గురించి ఆలోచన చేయాలని నానాటికి రాజకీయాల్లో పెరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని హితవు పలికారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కును పొందాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో కుల మతాలకతీతంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నీతివంతులైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేయించారు. కాగా ఈ కార్యక్రమంలో అమ్మ అమ్మాణి కళాశాల ప్రిన్సిపల్ పి సుధీర్, మున్సిపల్ టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరరావు , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరామర్శ

# డ్రైవర్ కంసాలి శివ కుటుంబానికి ఎల్లప్పుడూ
# అండగా ఉంటాం: వై.సీతారామిరెడ్డి

**మంత్రాలయం 25 జనవరి సూర్య న్యూస్** కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరు శివారు లో బుధవారం మంత్రాలయం నుంచి హంపీ వెళ్తున్న తుఫాను



(క్రూజర్) వాహన చక్రం యాక్సిల్ కట్ అయి మూడు ఫల్టీలు కొట్టడంతో వేద పాఠశాల విద్యార్థులు 3 గురు, డ్రైవర్ కంసాలి శివ మృతి చెందగా పలువురు విద్యార్థులు గాయపడిన విషయం అందరికీ తెలిసిందే..రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుజయింద్ర, కంసాలి శివ కుటుంబాలను మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సోదరుడు పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వై. సీతారామిరెడ్డి శనివారం పరామర్శించారు.ముందుగా సుజయింద్ర ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాఘవేంద్ర నగర్ లో నివాసముంటున్న కంసాలి శివ కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయం కింద రూ 10 వేల నగదును అందజేసి ధైర్యం గా ఉండాలని ఎల్లప్పుడూ మా కుటుంబం, మా నాయకులు మీకు తోడుగా ఉంటారని అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ లో నివాసముంటున్న డ్రైవర్ సంగమేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వై. సీతారామిరెడ్డి సంగమేష్ మృతదేహాన్నికి పూలమాల వేసి నివాళు లర్పించి తక్షణ సాయం కింద రూ 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీరు చూపిన అభిమానాన్ని
# గుండెల్లో పెట్టుకుంటాం

**పరిటాల రవి వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**

**ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రకటన**

**ఈ జన స్పందన మాపై మరింత బాధ్యత పెంచిందన్న సునీత, శ్రీరామ్**

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి 25 సూర్య న్యూస్** మాజీ మంత్రి, టీడీపీ నాయకులు కీ శే పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు చూపిన అభిమానాన్ని గుండెల్లో



పెట్టుకుంటామని పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కుమారుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. రవి 20వ వర్ధంతి నేపథ్యంలో వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పరిటాల రవి వర్ధంతి కోసం రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి వేలాదిగా జనం తరలివచ్చి ప్రజా నేతపై అభిమానం చాటుకున్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రముఖులు, అభిమానులు వచ్చి ఘన నివాళులర్పించారన్నారు. వర్ధంతి కార్యక్రమం కోసం వారం రోజుల పాటు శ్రమించిన పోలీసులు, ఆర్.డబ్ల్యూ.ఎస్, విద్యుత్ శాఖ, శానిటేషన్ సిబ్బంది, వాలంటీర్లు,కళాకారులు, భోజనశాల నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర టీడీపీ కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని టీడీపీ కార్యాలయాలు, ఇతర చోట్ల వర్ధంతి కార్యక్రమాలు,రక్తదాన శిభిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.ఈ వర్ధంతి సందర్భంగా జనం చూపిన ఈ అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు.ముఖ్యంగా పరిటాల రవి మరణించి 20ఏళ్లైనా ప్రజల గుండెల్లో ఆయనకున్న స్థానం చూసి చలించి పోయామన్నారు.వర్ధంతి రోజున వచ్చిన జన స్పందన మా పై మరింత బాధ్యత చూపిందన్నారు. పరిటాల రవి చూపిన మార్గంలో రానున్న రోజుల్లో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ఇక నుంచి రవి ఆశయ సాధనలో మరిన్ని అడుగులు పడుతాయని.మీ ఆదారాభిమానాలు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు.

# పేట అభివృద్ధికై ప్రత్యేక నిధులుకేటాయించాలి

**మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ ని కోరిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 25 సూర్య న్యూస్ :** విజయవాడ నందు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారాయణ ని వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర . వరద ప్రభావిత ప్రాంతాలకు నిధులు కేటాయించాలని వినతి.రెండు నెలల క్రితం అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన జగ్గయ్యపేట పట్టణంలోని వార్డులను ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని, రోడ్లు, పైపులైన్లు, డ్రైన్లు మొదలుకొని చాలా వరకు పాడైపోయాయని సుమారు 14 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని,



ప్రత్యేక నిధులు కేటాయించిఆ పనులు పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని కోరియున్నారు. మంచినీటి పైపుల పై ప్రత్యేక దృష్టి కేటాయించాలని వినతిజగ్గయ్యపేట పట్నంలో చాలా ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన పైప్ లైన్ల వల్ల ప్రతిసారి మరమ్మత్తులకు గురవుతున్నాయని, దానివల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించలేకపోతున్నామని, అలాగే గత మన ప్రభుత్వంలో జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణాజిల్లాలు తీసుకురావడానికి కృషి చేశామని అది కూడా పైప్ లైన్ రిపైర్ల కారణంగా ప్రజలకు అంతంత మాత్రంగానే చేరుతున్నాయని, గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో పైపులైను మార్చడానికి 60 కోట్ల రూపాయలు కేటాయించినట్టుగా పేపర్ పై చూపించినారు కానీ ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేదని, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతిరోజు మంచినీరు ఇచ్చే విధంగా పైపులైన్లు పునరుద్ధరించడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరియున్నారు టిట్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని వినతి పత్రంచంద్రబాబు నాయుడు ముందు చూపు ఆలోచనతో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని దృఢ సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో టిడ్కో ఇళ్ల పేరుతో 75% పూర్తి చేసిన పనులను కూడా, గత ప్రభుత్వ అసమర్థ పాలన మూలంగా ఆ మిగిలిన 25% కూడా పూర్తి చేయలేకపోయారని, కనీసం మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకురాలేకపోయారని, ఎన్నికల ముందు ఓట్ల కోసం హంగామా చేసిన అది తెలుసుకున్న ఓటర్లు ఓటుతో బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని స్పష్టంగా గెలిపించారని తెలియజేశారు. జగ్గయ్యపేట పట్టణంలో సుమారు 3160 కుటుంబాల కలైన టీడ్కో ఇళ్లని పూర్తి చేయాలని కోరియున్నారు. అలాగే 40 సంవత్సరాల క్రితం పంచాయతీగా గుర్తింపు పొందిన జగ్గయ్యపేట పట్నం ఇప్పటికి అలాగే ఉందని, జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధి చేసి జగ్గయ్యపేట పట్టణస్థాయిని మరింత పెంచాలని, ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయి అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని, వీలైతే ఒకసారి జగ్గయ్యపేట విచ్చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని, ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎర్ర కాలవను శుభ్రపరచాలని, గత ముఖ్యమంత్రి తన పుట్టినరోజు నాడు జగ్గయ్యపేటకు వచ్చి ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తానని మాట వరకే పరిమితమయ్యారని ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం చేతల్లో చూపించే విధంగా ఎర్రకాలువను ప్రక్షాళన చేసి ఎర్ర కాలవ కట్టపై నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులు లేకుండా ఉండేలా చూడాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అవగాహన నిమిత్తం ప్రత్యేక అధికారులను జగ్గయ్యపేట పంపించి కావాల్సిన నిధులపై ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక నిధులు కేటాయిస్తామని జగ్గయ్యపేట అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న జగ్గయ్యపేట ను ఆకర్షణీయ జగ్గయ్యపేట గా తీర్చిదిద్దుతామని, వీలు చూసుకొని జగ్గయ్యపేట వచ్చి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, వెదులాపురి సైదా, నకిరికంటి వెంకట్,దువ్వల రామకృష్ణ, నాయకులు నోముల రఘు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు మంచి పద్ధతి కాదు


**ఆరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్య పై స్పందించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం జనవరి 25 సూర్య న్యూస్** టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి జిల్లాలో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా టీడీపీ నాయకులు దాడులు చేస్తు



ఫ్యాక్షన్ పురుడు పోస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం ఆరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం ఈరన్న ను హత్య చేయడం పై ఆయన స్పందించి మీడియాతో మాట్లాడుతూ ఇలా కక్ష సాధింపు చర్యలకు పాల్పడాలంటే 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉండింది కాకపోత ఎక్కడ కూడా ఇలాంటి సాంప్రదాయలను ప్రోత్సాహించలేదు.... ఉద్యోగాలు, పదవుల విషయాల్లో ఒక్కటికి రెండు సార్లు ఆలోచించి, మాట్లాడి సామరస్యంగా సాధించుకోవాలి గాని ఇలా దాడులు, హత్యలు చేస్తు పోతే భవిష్యత్తులో కూడా ఇదే పద్ధతి అనుసరించాల్సి వస్తుంది. ఈరన్న హత్య కేసులో నిందితులను వెంటనే గుర్తించి, అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈరన్న కుటుంబానికి వైస్సార్సీపీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు.

# శుభకార్యానికి ఆహ్వానం అందుకున్న
# మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి



**హిందూపురం జనవరి 25 సూర్య న్యూస్** టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుని వివాహం పురస్కరించుకొని శనివారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డిని ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుని వివాహానికి హాజరై వధూవరులను మీ ఆశీర్వాదం అందించాలని కోరారు. బలరాం రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ కుమారుని వివాహానికి హాజరవుతానని తెలిపారు.

# బ్యాలెట్ బుల్లెట్ కంటే బలమైంది

**-తహశీల్దార్ జనార్దన్ రాజు**

**ఓటు మీ హక్కు మీ బాధ్యత మీ ఓటు అవినీతిపై వేట రాష్ట్రానికి అభివృద్ధికి చోటు**

**ఓటరుకు ఓటే వజ్రాయుధం అంటూ అవగాహన.. మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ కుమార్**

**చిన్నగొట్టిగల్లు జనవరి 25 సూర్య న్యూస్ :** బ్యాలెట్ బుల్లెట్ కంటే బలమైందని తహసీల్దార్ జనార్దన్ రాజు అన్నారు. శనివారం తహసీల్దార్ జనార్దన్ రాజు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం ను 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తుగా చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా ఈ వేడుకలను నిర్వహిస్తోందన్నారు. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి








ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఈ ఏడాది "నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్" థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు.18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు.అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఓటు మీ హక్కు ఓటు మీ బాధ్యత మీ ఓటు అవినీతిపై వేట అభివృద్ధికి చోటు అని తెలియజేశారు అంతేకాకుండా చిట్టే చర్ల గ్రామ సర్పంచ్ నాగ చంగమ నాయుడు నాయుడు ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి కొండమీద రత్న వెంకీ మండల సర్వేర్ గణేష్ గ్రామ సర్వే మస్తాన్ మునిరత్నం శ్రీనివాసులు సూర్య మోహన్ రెడ్డి రాజశేఖర్ చాన్ బి చలపతి శివ మరియు రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులకు బీవీ కుటుంబం ఎప్పుడు ప్రోత్సహించదు

**చట్టం ఎవరికీ చుట్టం కాదు...మా ఎమ్మెల్యే బీవీ ఎవరి మాట వినరు అభివృద్ధి గురించి వింటారు**

**ఎమ్మెల్యే గురించి మాట్లాడే స్థాయి నజీర్ అహ్మద్ కు లేదు...వైస్ చైర్మన్ నజీర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తాట తీస్తాం**

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 25 సూర్య న్యూస్** చట్టం అందరికీ సమానమేనని, ఎవరికి చట్టం కాదు తన పని తాను చేసుకుంటూ పోతుందని వైసీపీ నాయకులపై టీడీపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వైసీపీ నాయకులు చెప్పడం మంచి పద్ధతి కాదని, ఎవరికైనాగానీ కక్ష సాధింపు చర్యలకు టీడీపిగానీ, బీవీ కుటుంబం ఎల్లప్పుడు ప్రోత్సహించదని నియోజకవర్గ మండల మరియు పట్టణ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. చట్టం ప్రకారమే పోలీసులు కేసు నమోదు చేశారని, టౌన్ ఎస్ఐని దూషించింది ఎవరో ఆధారాలు వీడియోలో ఉన్నాయని, పోలీసు అధికారులకు గౌరవం లేకుండా మాట్లాడడం సరికాదు, ఎవరి ప్రోద్భలంతో పోలీస్ అధికారులు కేసులు నమోదు చేయలేదని జరిగిన సంఘటన గురించి ఆధారాలతో కేసు నమోదు చేశారే తప్ప దీనికి తెలుగుదేశం పార్టీకి అంటగట్టడం సరికాదన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఎవరి సూచనలను సలహాలు తీసుకోరని, మా ఎమ్మెల్యే ఎవరు మాట వినరని ఆయన మాట శాసనం అన్నారు. మొన్నటి రోజు సోమప్ప సర్కిల్లో వైసీపీ నాయకులు చేసిన ధర్నా కార్యక్రమంలో మీసాలు గడ్డాల గురించి మాట్లాడింది ఎవరో స్పష్టంగా తెలుసుకోవాలని ప్రశ్నించారు. తండ్రి బీవీ మోహన్ రెడ్డి గారి బాటలోనే మన ఎమ్మెల్యే బీవీ గారు అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తున్నారు తప్ప ఇలాంటి ఆలోచనలు ఎమ్మెల్యేకి రావని, ఆయన ఏనాడు కక్ష సాధింపు చర్యలకు ప్రోత్సహించలేదని, అలాంటి పరిస్థితి ఉంటే మున్సిపల్ వైస్



చైర్మన్ నజీర్ అహ్మద్ పై ప్రతిరోజు బాధితుల వద్ద నుండి వస్తున్న ఆరోపణలు ప్రకారము అనుకుంటే ప్రతిరోజు కేసు పెట్టేవారని ఇది గుర్తుంచుకొని ముందుకు వెళ్లాలని హెచ్చరించారు. నజీర్ అహ్మద్ జామియా మసీదు దుకాణాలు లీజుకు తీసుకొని ఇప్పటివరకు లీజును చెల్లించకుండా నీ తలపై టోపీ పెట్టుకుని జామియా మసీదుకు టోపీ పెట్టిన ఘనుడు నువ్వు కాదా.. మీ వైసీపీ పాలనలో ఘర్షణలను సృష్టించింది ఎవరో, పట్టణాన్ని గంజాయి పట్టణంగా మార్చింది ఎవరో, యువత జీవితాన్ని నాశనం చేసింది ఎవరో నజీర్ అహమ్మద్ తెలుసుకోవాలని అన్నారు. మీ పాలన మీ పార్టీలోని ఇంఛార్జ్ పరిస్థితి, మీ నడవడిక కారణంగానే మీ నేత ఇంఛార్జ్ పదవి పొందలేకపోయారు. మీ ప్రవర్తనతో త్వరలో బుట్టా రేణుక గారు కూడా తన ఇంఛార్జ్ స్థానం కోల్పోవడం ఖాయం. చిల్లర రాజకీయాలు మానుకోండి. ఇది కేవలం అధికారిని అవమానించడమే కాదు, ఆయన తక్కువ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో చేయబడ్డ దుష్టక్రియ. మా ఎమ్మెల్యే బీవీ కి దయ, దాక్షిణ్యము నజీర్ అహమ్మద్ చేసిన పాపాలు, మోసాలు గురించి చర్యలు తీసుకోలేదు, ఇప్పుడు మా నాయకులు అంతా నజీర్ చేసిన అవినీతి, పాపాలు, మోసాలు, దౌర్జన్యం గురించి మా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నీపై చర్యలు తీసుకునే విదంగా చేస్తాం, ఇప్పటి నుంచి నీ సంగతి ఎంతో తెలిసిపోతుంది.చెక్ బౌన్స్ కేసు గురించి నోటీసు ఇచ్చేందుకు వస్తే అయన చనిపోయారు అని చెప్పిన వ్యక్తి నీవు, ఆ తర్వాత ఇంకొక్క కేసు గురించి కోర్టుకు హాజరైనప్పుడు భాదితులు చూసి నజీర్ కదా అనగానే అక్కడ నుంచి పరిపోయిన నజీర్ మీరునిన్ను నమ్మి వైస్ చైర్మన్ పదవి ఇచ్చిన నాయకుడుకి వెన్నుపోటు పొడిచి, ఈరోజు నీవ్వు నీతులు మరియు సంప్రదాయాలు గురించి మాట్లాడే ఆరహత నీకు లేదు. నీవ్వు ఎవ్వరో తెలియాక పోయిన, 11వ వార్డు ప్రజలు నిన్ను నమ్మి ఓటు వేసిన ప్రజలకు, అక్కడ ఉన్న చోట నాయకుల దగ్గర డబ్బులు దండుకోవడం, వాళ్లను మోసం చేసింది నీవ్వు కదా నజీర్. నీకు దమ్ముంటే 11వ వార్డు ఉన్నంటువంటి ప్రజలకు మొఖం చుపించు, నేను ఎవ్వరికి మోసం చెయలేదాని చెప్పగలవ నజీర్ కు ప్రశ్నించారు.

# ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు





**బిక్కవోలు జనవరి 25 సూర్య న్యూస్:** బిక్కవోలు జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక తాత్కాలిక తాసిల్దార్ డి వి ఎస్ ఎస్ కృష్ణ మరియు రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు. ముందుగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం నిర్వహించి విద్యార్థులకు ఓటు పై అవగాహన కల్పించి ఓటు విలువను తెలియజేశారు తదుపరి 50 సంవత్సరములు దాటిన ఓటర్లకు సత్కారం గావించారు ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు ద్వారా మీకు నచ్చిన ప్రభుత్వాన్ని నియమించుకోవచ్చు అని ఓటు ఒక ఆయుధమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ రవి వీఆర్వో అశోక్ వీఆర్వో పోతురాజు తదితర రెవెన్యూ సిబ్బంది మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

మాల జన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టిసురేష్

**అశ్వాపురం జనవరి 25 సూర్య న్యూస్:** మండలం కేంద్రంలోని మాల జన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం మాల జన సమితి అధ్యక్షులుచెట్టి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రేపు జరగబోయే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని కోరినారు. 1950లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి తరువాత జనవరి 26న గణతంత్ర దినోత్సవం అధికారికంగా ప్రకటించడం జరిగింది అని ఈ సందర్భంగా అంబేద్కర్ ని స్మరించుకోవడం,, మనందరి బాధ్యత అని ప్రధానంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండా వద్ద అంబేద్కర్ చిత్రపటం తో పాటుగా వీలైతే రాజ్యాంగ గ్రంధాన్ని కూడా పెట్టాలని, రాబోయే భవిష్యత్ తరాలకు విద్యార్థులకు బాగుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులుచెట్టి మల్లేష్, జూపల్లి ధ్రువ కుమార్, ఏనోస్ తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేట ఏఎస్పీని కలిసిన ఎద్దుల విజయసాగర్



**నందలూరు జనవరి 25 సూర్య న్యూస్** రాజంపేట అడిషనల్ ఎస్పీని మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎద్దుల విజయ సాగర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసినారు. ఆయన రాజంపేట శాంతి భద్రతలపై కొన్ని విషయాలు ఆయనతో చర్చించి ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలపడం జరిగింది. ఈ విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా నా పరిధిలోని సిబ్బందికి తెలియజేస్తానని వివరించారు.


# ర్యాలీ లో ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

**దేవరకొండ జనవరి 25 సూర్య న్యూస్:** మండల కేంద్రము లోని ఎఫ్ ఆర్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర ఉద్యమ నాయకుల వేషధారణతో చిన్న పిల్లలు వేసిన వేషధారణ చూపరులను ఆకట్టుకున్నది. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ నాయకుల వేషధారణ విద్యార్థులను పలువురు ప్రశంసించారు. చిన్నపిల్లలు వేషధారణలో భారత్ మాత, మహాత్మా గాంధీ, అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, నేతాజీ,సుభాష్ చంద్రబోస్, ఇందిరాగాంధీ, రుద్రమదేవి, సర్దార్ వల్లభాయ్ పటేల్, వివేకానందుడు, మదర్ తెరిసా, కస్తూరిబా, గాంధీసరోజినీ నాయుడు, అల్లూరి సీతారామరాజు, పలువురి వేషధారణ ధరించారు. ఉపాధ్యాయులు చిన్నపిల్లలకు వేషధారణ వేయించటంలో తగు శ్రద్ధ కనపరిచారని పలువురు మెచ్చుకున్నారు.ఈ ర్యాలీలో ఏ ఎస్ ఐ శ్రీనివాసులు, పోలీసులు దస్తగిరివెన్నయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉచ్చిరప్ప,కరస్పాండెంట్ రఘునాథ్, ఉపాధ్యాయులు రంగస్వామి, ప్రవంతి,లక్ష్మీదేవి,శ్రావణి, హేమలత, ఉషారాణి, మహేశ్వరి,శాంతి,లక్ష్మి ,గాయత్రి ,భవాని,రామేశ్వరి,శ్రీదేవి ,సునీత, పరమేశు, భాష, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**సి.బెళగల్ జనవరి 25 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామ ఎంపిటిసి తిమ్మలమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో గల వృద్ధ ఓటర్లు కురువ దస్తగిరి రమ్మను సన్మానిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి రామ్మోహన్ రెడ్డి. అనంతరం గ్రామ ప్రజలతో జాతీయ ఓటర్ ప్రతిజ్ఞను గ్రామ ప్రజలతో చేయించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వీఆర్వో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండినవారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ గాడమూరి మాణిక్యం, గ్రామ ప్రజలు లక్ష్మన్న, వెంకటేశు, ఉప్పరి మద్దిలేటి, మొదలగువారు పాల్గొన్నారు.



# గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో విజయవంతంగా రన్ ఫర్ రిపబ్లిక్ డే

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్టిడిపి మంద జావళి ఆల్ఫోన్స్

**నంద్యాల జనవరి 25 సూర్య న్యూస్,** నంద్యాల పట్టణంలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి విద్యార్థులకు నింపేలా గురురాజా పాఠశాల డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి పర్యవేక్షణలో రన్ ఫర్ రిపబ్లిక్ డే ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 350 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎస్టిడిపి మంద జావళి ఆల్ఫోన్స్ బిజేఎస్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ, గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి, నంద్యాల సిఐలు ఇస్మాయిల్, మల్లికార్జున గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్టిడిపి మంద జావళి ఆల్ఫోన్స్ బిజేఎస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర ఉద్యమ పూర్తి నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉద్యమ భావాన్ని నింపేందుకు శ్రీ గురు రాజ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని కలిగించిందని ఇంత మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అలాగే విద్యార్థి దశనుండే రహదారి నిబంధనలో



తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. రహదారి నిబంధనలు పాటించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని గుర్తు చేశారు. విద్యార్థులు వీటిపై అవగాహన కలిగి ఉంటే తమ కుటుంబ సభ్యులకు వాటి గురించి వివరిస్తూ హెల్మెట్ వాడకం సీట్ బెల్ట్ ధరించడం మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి వాటిని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ గురు రాజ పాఠశాల యాజమాన్యాన్ని, డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలో తప్పకుండా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధన వల్ల వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగదని, నిబంధనలను పాటిస్తూ వెళ్లడం ప్రాణాలకు రక్షణ అని అన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు రహదారి నిబంధనలపై అవగాహన కలిగించాలని సూచించారు. ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ మాట్లాడుతూ గురు రాజ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఎల్లప్పుడు ముందుంటుందని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం పై అవగాహన కలిగించేలా ర్యాలీ నిర్వహించిన పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ర్యాలీ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పద్మావతి నగర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది.

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి

# మొదటి బ్రహ్మోత్సవాలు

**గుంతకల్లు జనవరి 25 సూర్య న్యూస్ :** కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు 09-02-2025 తేదీ నుండి 13-02-2025 వరకు మహా వైభవంగా సర్వాంగ సుందరుడు సృష్టిలయ కారుడు ఆదిదేవుడైన శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని మొదటి వార్షికోత్సవం అత్యంత సుందరంగా రమణీయంగా కనులకు పండుగగా మహా వైభవంగా స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు జరుగును. అనంతపురం, కర్నూల్ జిల్లా పట్టణ పల్లె ప్రజలు, భక్తులు అందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరుచున్నామనీ ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు అన్నారు. స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు మరియు ఆలయ కమిటీ ట్రస్ట్ సభ్యులుఆలయ అర్చకులు నందకిషోర్, చెన్నకేశవస్వామి కోరుచున్నారు. అనంతరం తలారి పరశురాముడు మాట్లాడుతూ హిందూ ధర్మ కార్యానికై శాంతి దైవ పుణ్య జ్ఞానాన్ని ఎవరైన కొనలేని సంపదని శాశ్వతంగా అందరికీ అందించాలని మంచి సంకల్పంతోనే స్వామి అమ్మవారి ఆశీస్సులతో దైవ పుణ్యకార్యం జరిగినది అని అందుకే శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కు భూమి పూజ శంకుస్థాపన నుండి నేటి వరకు జరిగిన శాంతి కళ్యాణాలు హోమాలు ప్రతాలు విశిష్ట పూజా కార్యక్రమాలతో పాటు మరియు ఆలయ నిర్మాణంలోనే ఎక్కడా జరగనిది (నిత్యఅన్నదానం) అన్న ప్రసాద వితరణ 2 సంవత్సరాలు కాలం అవుతుందని ఒక అద్భుతం జరిగిందని అన్నారు. ఈ దైవ కార్యములో అందరూ భాగస్వాములు కావాలని నిత్య అన్న ప్రసాద వితరణలో అందరి సహాయ సహకారాలు కూడా ఉండాలని ఈ ధర్మ కార్యంలో మంచి మనసున్న వారందరూ పాల్గొనాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట సభ్యులు అన్న ప్రసాద వితరణ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.




నాసిరకంగా సిసి రోడ్లు వేసిన

# కాంట్రాక్టర్ రఘు పై చర్యలు తీసుకోవాలి


కమిషన్ కోసం కాంట్రాక్టర్ కు సహకరించిన ఎఈ మల్లయ్య ను సస్పెండ్ చేయాలని డిమాండ్



**మంత్రాలయం 25 జనవరి సూర్య న్యూస్** మండల పరిధిలో చికలదోణ గ్రామంలో సిసి రోడ్లు కాంట్రాక్టర్ రఘు ఏఈ మల్లయ్య పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ కమిషన్లకు కోసం ఆశపడి నాణ్యతలేని క్వాలిటీ లెనటువంటి రోడ్లు వేసిన రఘు పై అందుకు సహకరించిన మాలాద్రి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరియు అంతేకాకుండా ఊర్లో గ్రామస్తులు అడిగితే మేము రోడ్డు ఎంత వేస్తే అంత ఏమని అడిగితే మీరు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ కేకలు వేయడం జరిగినది. కావున రోడ్ ఫిట్నెస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోకోనే నాడుదు లేరు ఆటువంటి వారిపై కఠినమైన చర్యల తీసుకోవాలని లేని ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా డివిఆర్ జన్మదిన వేడుకలు

**బిక్కవోలు జనవరి 25 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కొమరిపాలెం గ్రామ నాయకులు తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ గ్రామ సర్పంచ్ ద్వారంపూడి వెంకట్ రెడ్డి డివిఆర్ జన్మదినోత్సవ వేడుకలు శు క్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి హాజరయ్యారు ముందుగా డివిఆర్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు తదుపరి అభిమానులు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కొమరిపాలెం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులకు గురికావడమే కాకుండా తనని తాను కాపాడుకుంటూ పార్టీని బలోపేతం చేసిన వారిలో డివిఆర్ ఒకరిని అటువంటి వ్యక్తి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ఎన్ డి ఏ నాయకులు మండల నాయకులు గ్రామ ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాలకు వైద్య నిమిత్తం

# ఆర్థిక సహాయ సహకారాలు

**దేవరపల్లి జనవరి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర మానవతా కన్వీనర్ బలుసు సత్యనారాయణ



ఎం. వి. ఎస్ . ప్రసాద్ రాజమహేంద్రవరం వారు లక్ష రూపాయలు విలువ చేసే ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించినారు ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేసినారు ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఎమర్జెన్సీ లో డాక్టర్ సిఫార్సు చేసిన వారికి ఉచితంగా అందిస్తామని తెలియజేసినారు మరియు దేవరపల్లి మండలంలో 8 బాడీ ఫ్రీజర్స్ ఉన్నవి మరియు శాంతి రథం సేవలు కూడా అందిస్తున్నాము మరియు వైద్యం నిమిత్తం కార్యాలయానికి విచ్చేసిన వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాము అని తెలియజేసినారు మరియు పల్లంట్ల గ్రామంలో మానవత కార్యాలయంలో మానవత డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ, ఆచంట సుభాష్ చంద్రబోస్ నిత్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేసినారు మరియు మండలంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలియజేసినారు. మరియు చర్చి ఫాదర్ బ్రదర్ డేవిడ్ మాట్లాడుతూ మానవతా సంస్థ ద్వారా అనేక సేవలు అందిస్తున్నారు మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మరియు బడుగు బలహీనులకు వైద్య మరియు మందులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేసి నారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య, కిరణ్ విద్య నికేతన్ కరస్పాండెంట్ జి. ఎస్. ఆర్. రెడ్డి, మానవత సభ్యులు బలుసు విజయలక్ష్మి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై కక్షసాదింపు తన భూమికి తానే పరాయి

**బుక్కరాయసముద్రం జనవరి 25 సూర్య న్యూస్** అన్ని హక్కులు కలిగిన తన భూమిలో తనే ఏ పనులు చేసుకోలేకుండా అడ్డుపడుతున్న వైనాన్ని ఈ కూటమి ప్రభుత్వంలో చూస్తున్నాం అని.. చెదుల గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల జడ్పిటిసి భాస్కర్ పేర్కొన్నారు. బి కె ఎస్ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ . చెదుళ్ల గ్రామంలో నివాసముటు వన్నూరప్ప %ం/%ా నాగన్న లు తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమికి గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో డి పట్టా మంజూరు చేశారు. తమ పక్కన ఉన్న పొలం వారు పోతప్ప వారి కుటుంబ సభ్యులు వరసకు బంధు వర్గం అయిన తరువు వన్నూరప్ప కుటుంబంతో గొడవలు సృష్టించుకుంటూ రాజకీయ కక్ష సాధిస్తున్నారు. ఇందులో భాగంగానే వన్నూరప్ప కు చెందిన రెండు ఎకరాల పొలంలో ఇద్దరి మధ్యన పత్తలుగా పాడుబడిన బావి ఉండేది, ఇందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉండడంతో గత 12 సంవత్సరాల క్రితమే బావిని పూడ్చడం కూడా జరిగినది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ అధికారుల అండతో పోలీసులను అడ్డం పెట్టుకొని అక్కడ పంటలు ఉన్నా కూడా ఆ పంటలను నాశనం చేస్తూ బావిని తవ్వించడం జరిగింది. అంతటితో ఆగకుండా



వన్నూరప్ప తన పొలంలో పశువుల కోసం షెడ్డు నిర్మాణం చేస్తుంటే పోలీసులతో అడ్డగించి తన పొలంలో కూడా తన పని తాను చేయనీయకుండా అడ్డుపడి రాజకీయ కక్ష సాధిస్తున్నారు. వన్నూరప్ప తన భూమికి సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నా కూడా పనులు చేయనీయకుండా అడ్డుపడుతున్నారు. రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చదల గ్రామం. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు మాత్రమే. అవతల అవతల వ్యక్తికి ఎలాంటి ఆధారాలు లేకపోయినా కూడా అధికారుల అండతో వన్నూరప్పను ఇబ్బందులకు గురి చేస్తూ తన పనులు తను చేయకుండా అడ్డుపడుతున్నారు ఇది ఎంతవరకు సమంజసం కాదు అధికారులు వీటిపై స్పందించి తగు న్యాయం చేయాలని కోరుతున్నాము. జడ్పిటిసి నీలం భాస్కర్ బుక్కరాయసముద్రం మండలంఅన్ని ఆధారాలు ఉన్న తన భూమిలో తనే పనులు చేసుకోకుండా అడ్డుపడడం ఎంత మాత్రం న్యాయం కాదు. రెవెన్యూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించకుండా బాధితునికి న్యాయం చేయాలని, రాజకీయ కక్షలు పెంచి ప్రోత్సహించే విధానాన్ని సమర్థించకుండా చూడాలని కోరుతున్నాము. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రాజకీయ కక్షలకు తావు లేకుండా చూడాలని పోలీసు అధికారులు ఇలాంటి విషయాల మద దృష్టి సారించాలని కోరుతున్నాం.

### ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన నిందితులను
# కఠినంగా శిక్షించాలి

**కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలి**

**ఆలూరు తాలూకా మదాసి మదారి కురువ సంఘం సభ్యులు డిమాండ్**

**ఆలూరు రూరల్ జనవరి 25 సూర్య న్యూస్:** ఆలూరు మండలం ఆరికెర గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి బాధిత




కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆలూరు తాలూక మాదాసి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా తాలూకా కన్వీనర్ కౌడికే రాజు,తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం కొన్ని రోజులుగా వివాదం జరిగిందనీ,ఈ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగమే వద్దని,వారం రోజుల్లో తానే ఫీల్డ్ అసిస్టెంట్ కి రాజీనామా చేస్తానని చెప్పినా కూడా అంతలోనే ఇలాంటి దుర్మార్గమైన పని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ ఆధిపత్యపోరులో భాగంగానే ఇలాంటి నిరుపేదను హత్య చేయడం ఎంతవరకు కరెక్టని సూటిగా ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నని దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం తరపున ఒకరికి ఉద్యోగం కల్పించి, కోటి రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రంగన్న, ఉపాధ్యక్షుడు బసవరాజు, సహాయ కార్యదర్శి రమేష్, సంఘం నాయకుడు హనుమప్ప,గోబీ బసవరాజ్, మధు,రమేష్,లింగమూర్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటర్ల దినోత్సవం




**మహానంది జనవరి 25 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గాజులపల్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 9 పోలింగ్ బూత్ లలో బిఎల్వోల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. శనివారం ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ మాట్లాడుతూ..ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవరి 25వ తేదీన, జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. బిఎల్వోలు ఇర్ఫాన్, లింగమయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఈఓను కలిసిన విజిలెన్స్ అండ్
# మానిటరింగ్ కమిటీ సభ్యులు




**మహానంది జనవరి 25 సూర్య న్యూస్:** మహానంది దేవస్థానం కార్యలయంలో ఈఓ ఎన్. శ్రీనివాసరెడ్డిని నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశన్న, రవికాంత్ బాబు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అనంతరం ఈఓను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పిఎన్ఎస్. రాయుడు, ఎమ్మార్పీఎస్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**బెస్ట్ బి ఎల్ ఓ గా గజ్జహల్లి తలారి రాఘువేంద్ర కు కలెక్టర్ కార్యాలయంలో పురస్కారం అందజేత**

**హొళగుంద జనవరి 25 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులతో కలిసి ఇన్చార్జి తాసిల్దారు నిజాముద్దీన్, రెవెన్యూ




అధికారులు పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్ లో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి తాసిల్దారు నిజాముద్దీన్, హెచ్ఎం నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే కాలానికి ఓటరుగా మారుతారని ఇప్పటి నుండే ఓటరు ఏ విధంగా ఎన్నికల సమయంలో ఎవరికి ఓటు వేయాలో వారి బాధ్యతలు, ఓటు యొక్క విలువ గురించి తెలుసు ఉంటే భవిష్యత్తు తరాలలో మంచి రాజకీయాన్ని పొందవచ్చునని అంతేకాకుండా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైతం ఓటు యొక్క విలువను వారికి తెలపాలని వారికి అవగాహనను కల్పించారు. అనంతరం ర్యాలీగా గ్రామపురవీధులలో ఓటు దాని యొక్క విలువల గురించి ప్రజలకు తెలియజేశారు. అలాగే కర్నూలు వారి కార్యాలయంలో జరిగిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 147 – ఆలూరు అసెంబ్లీ నియొజక వర్గంలో హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామం పోలింగ్ బూతు నెంబరు –3 కు చెందిన బూత్ స్థాయి అధికారి తలారి రాఘవేంద్ర కు బెస్ట్ %దీూా% అవార్డు రావడం జరిగిందని, బెస్ట్ బిఎల్ఓ అందుకున్న తలారి రాఘవేంద్రకు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు లక్ష్మీనారాయణ రెడ్డి, నాగరాజు, దామోదర్, సురంజి, తిప్పన్న, మల్లేష్, మరియు రెవెన్యూ సిబ్బంది నర్సప్ప, పంప, సిద్దలింగ, ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ
# వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొవ్వూరు జనవరి 25 సూర్య న్యూస్ :** మండలంలోని ఐ. పంగిడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు



ఈ కార్యక్రమంలో కొవ్వూరు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు .

# నారాయణ విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలి

**హిందూపురం జనవరి 25సూర్య న్యూస్** నగరంలో విద్యార్థి మృతికి కారణమైన నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ అనంతపురంలోని సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టి.చరణ్ అనే విద్యార్థి కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టారని విద్యార్థి మనస్థాపానికి గురై మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం జరిగింది. విద్యార్థికి మరణానికి కారకులైన నారాయణ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నది దాన్ని అదుపు చేయడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ మంత్రి పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు ఫుల్ సౌకర్యాలు నిల్ ఫీజులు వసూలు చేసే దాని మీద శ్రద్ధ



విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో లేదన్నారు అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంటర్మీడియట్ బోర్డ్ పూర్తిగా కార్పొరేట్ కళాశాలకు అమ్ముడు పోయింది. ఇప్పటివరకు ఈ సంఘటనపై విద్యాశాఖ కమిషనర్ ఎందుకు మౌనం పాటిస్తున్నారో అన్నారు. ఇప్పటికైనా నారా యణ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, చంద్రశేఖర్, మంజునాథ్,మూర్తి, నగేష్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

### డిఎస్పి ని కలిసిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుడు
# నిడిమామిడి విష్ణు నారాయణ




**ధర్మవరం జనవరి 25 సూర్య న్యూస్** ధర్మవరం నూతన డిఎస్పీ గా పదవి బాధ్యతలు చేపట్టిన హేమంత్ కుమార్ ఈరోజు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి. నిడిమామిడి విష్ణు నారాయణ గారు. అయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.

### సి.బెలగల్లో ఘనంగా
# జాతీయ ఓటరు దినోత్సవం

**సి.బెళగల్ జనవరి 25 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు ఏర్పాటుచేసిన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా



ఎమ్మార్వో పురుషోత్తముడు ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ వరకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు , బస్టాండ్ ఆవరణంలో మండల ఎద్యుకేషనల్ ఆఫీసర్ కె ఎస్ అదం భాష ఓటు హక్కు వినియోగించడం ద్వారా వచ్చే ఉపయోగాలను, సూక్తుల ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులతో అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రిసర్వే డిప్యూటీ తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ ఆఫీసర్లు,తలార్లు, మండల పరిషత్ కార్యాలయం నుంచి సూపర్డెంట్ శ్రీనివాసులు, ఎంఈఓ ఆఫీస్ నుంచి ఎంఈఓ 1 జ్యోతి, ఎంఈఓ 2 కేఎస్ అదం భాష, మొదలగువారు పాల్గొన్నారు .

### అరికేరి ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యకు నిరసన తెలుపుతున్న
# మండల ఉపాధి హామీ సిబ్బంది



**సి.బెళగల్ జనవరి 25 సూర్య న్యూస్** ఆలూరు మండలం అరికెర గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న శుక్రవారం హత్యకు గురయ్యారు దానికి నిరసనగా సి.బెళగల్ మండలంలోని మండల పరిషత్ ఆవరణములో కార్యాలయ సిబ్బంది , ఉపాధి హామీ సిబ్బంది, అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఇరన్న హత్యకు నిరసనగా నల్ల బ్యాడ్జీలను ధరించి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగంపై రాజకీయ కక్షలు తగవని ఎంపీడీవో రాణేమ్మకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ రామన్న టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### లింగాల హైస్కూలు...
# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**రాష్ట్రీయ బాలఆరోగ్యపథకం విద్యార్థులకు వరం**

**లింగాల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సుభాషిణి**

**లింగాల జనవరి 25 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రాష్ట్రీయ బాలఆరోగ్యకార్యక్రమం ప్రభుత్వ పాఠశాల



పేదవిద్యార్థులకు ఒకవరం లాంటిదని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల అన్నిపాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరికీ సంపూర్ణ, సమగ్ర వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న సూక్ష్మ, స్థూల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి, వైద్యచికిత్సలు నిర్వహించి, ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని లింగాల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు. రాష్ట్రీయ బాలఆరోగ్య పథకంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రీయ బాల ఆరోగ్యకార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించి, నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, ల్యాబ్ ఇంచార్జ్ సురేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, వికలాంగుల విద్యాసహాయకులు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, షరీఫ్, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### చెత్త సేకరణ కేంద్రానికి స్థలాన్ని పరిశీలిస్తున్న
# మండల స్థాయి అధికారులు

**సి.బెళగల్ జనవరి 25 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పోలకల్ గ్రామంలో మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి పోలకల్ గ్రామంలో పర్యటిస్తూ చెత్త సేకరణ కేంద్రానికి స్థలాన్ని పరిశీలించి చెత్త షెడ్డు నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లను త్వరలో ఏర్పాటు



చేయాలని గ్రామ పంచాయతీ సెక్రెటరీ సునీల్ రాణి మరియు గ్రామ టిడిపి నాయకులు అమర్నాథ్ తో చర్చించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో నిర్మించాలని చర్చించారు అనంతరం గ్రామంలో పరిశుభ్రత గురించి మురికి కాలువలో చెత్త చెదారం తొలగించాలని మరియు నీటి ట్యాంకులను శుభ్రం చేయాలనితెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణమ్మ మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి మరియు టిడిపి నాయకులు అమర్ తదితరులు పాల్గొన్నారు.

### కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తులసిరెడ్డి,పాల్గొన్న...
# మాజీ ఎంఎల్ఏ సుజాతమ్మ

**డోన్ జనవరి 25 సూర్య న్యూస్** నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ప్రారంభించారు. శనివారం జరిగిన కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలో డోన్ ప్రాంతంలో రైతులు ఎక్కువగా కందులు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తించి, మొదటి సారి డోన్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. దీంతో స్తానిక ఎంఎల్ఏ, ఎంపీ తో రైతులతో చర్చించిన తరువాత కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి ఆయన ఆదేశాల మేరకు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్టు తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కంటే అధిక ధరకు మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. క్వింటా






కందులను రూ. 7,500/ లకు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో రైతులు తాము సాగుచేసిన కంది పంటను క్వింటా కేవలం రూ. 4 వేలకు మాత్రమే అమ్ముకుంటున్నారని, దీంతో రైతన్నలకు గిట్టుబాటు బాటు ధర లభించడం లేదన్నారు. తాను ఒక రైతు బిడ్డగా రైతులు కష్టాలు, కన్నీళ్ళు, నష్టాలు ఏమిటో స్వయంగా చూశానని తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. దీంతో రైతులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కంది పంట సాగుచేస్తున్న రైతన్నలకు సంతృప్తిగా గిట్టుబాటు బాటు ధర నిర్ణయించి అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ అధినేత, ముఖ్యమంత్రి ఉద్దేశం అని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జొన్న, మిల్లెట్స్, ఇతర పంటల దిగుబడులను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. డోన్ పరిసర ప్రాంతాల కంది సాగుచేసే రైతన్నలు మార్క్ ద్వారా అందిస్తున్న సేవలను కొనుగోలు చేయాలని తాతిరెడ్డి తులసి రెడ్డి రైతులను కోరారు. నంద్యాల జిల్లాలో తమ ప్రాంతంలో మొదటి సారి గా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నేతలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తో పాటు ఎండి, స్థానిక నేతలు పాల్గొన్నారు.


EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన

# కోట్ల దంపతులు

**ప్యాపిలి జనవరి 25 సూర్య న్యూస్ :** నూతన 2025 సంవత్సరానికి సంబంధించిన సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను శనివారం డోన్ నియోజకవర్గ





ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, వారి సతీమణి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తమ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సూర్య వెలుగు దినపత్రిక ప్రజలకు అండగా నిలవాలని,రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్యాపిలి మండల నాయకులు, క్రిష్టిపాడు చంద్ర సునీల్ జనసేన, టీడీపీ నాయకులు గుడిపాడు చిన్న వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మటన్ తినేవారికి బిగ్ షాక్ మేకలకు గొర్రెలుకు

# అంతుచిక్కని వైరస్ ల్లో మృతి

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 25 సూర్య న్యూస్ :** జిల్లా లో మేకలు గొర్రెలును మృత్యువాత పడేలా చేస్తున్న అంతుచిక్కని వైరస్ తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.సాయంత్రం




ఆరోగ్యంగా కనిపించే మేకలు గొర్రెలు తెల్లవారుజామున చనిపోతున్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి దీంతో పెంపకందారులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారు.కానీ అసలు మ్యాటరు ఇక్కడుంది మృత్యువాత చెందిన మేకలు గొర్రెలు ను పక్కనే ఉన్న పశువుల సంతలోకి తీసుకువచ్చి వేయడం వల్ల అవి దళారుల చేతుల్లోకి పోగాఅవి 1000 నుంచి 2000 రెండువేల రూపాయల వరకు తీసుకొని వచ్చి అవి హొటల్ కు మరియు ఆయా మార్కెట్లలో కీ తీసుకొని వచ్చి.కేజీ 800 వందల రూపాయలు వరకు దండుకుంటున్న దళారుల వ్యవస్థ.వీళ్లకు సంతలో రోగాలతో ఉన్న జీవాలే వీళ్ళకి టార్గెట్ అదే వీళ్లు పనిగా వ్యవహరిస్తున్న వైనం,ఈ వైరస్ కారణంగా మార్కెట్‌లో కీ.మేకలు గొర్రెలు ను గుంపులుగా తీసుకొని వచ్చి శుభ్రత పాటించకుండా ప్రభుత్వం సూచించిన నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎవరు ఎక్కడ చస్తే మాకేంటి అంటూ వ్యాపారులు పెంపక దారులు సొమ్ము చేసుకుంటున్న వైనం .తెచ్చుకుంటే తిన్నట్టు లేకపోతే లేదు అనే పరిస్థితిలో ఇలాంటి రోగాల బారిన పడితే మా పరిస్థితి ఏంటి అంటున్న ప్రజలు,ఇదంతాడికి కారణం శనివారం సంత అవ్వటం కారణమేనని తెల్లవారితే ఆదివారం అవ్వటం వలన.. ఆ చనిపోయిన మేకలు గొర్రెలను ఆదివారం రోజు విక్రయించటం వలన. కారణమని మరో వైపు ఆయా వ్యాపారం చేస్తున్న దళారులు ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం: తహశీల్దార్ రాఘవ రెడ్డి

**మణుగూరు జనవరి 25 సూర్య న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ అండ్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి




రాఘవరెడ్డి అన్నారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి పెట్రోల్ బంక్ వరకు అధికారులు, యువతి యువకులు, విద్యార్థులు, ఎన్.జి.ఓ లు స్వచ్ఛందంగా పాల్గొని ఓటు హక్కు గురించి అవగాహన కలిపిస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి అందరి చేత తహశీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిఒక్కరికీ ఓటే వజ్రాయుధమని, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అండ్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి రాఘవరెడ్డి అన్నారు. ప్రతి ఓటరూ తన ఓటు హక్కు విలువ తెలుసుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులని నిర్దేశించేది ఓటర్లేనని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. అభివృద్ధి వైపు ప్రయాణించాలన్న, సరైన పాలకులను ఎన్నుకోవాలన్న ఓటరు చేతిలో ఉంటుందని, ప్రజాస్వామ్యంలో ఎలాంటి ఎన్నికలు వచ్చిన ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకుంటే దేశ భవిష్యత్తును నిర్దేశించే అస్త్రం అవుతుందని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి ఓటర్లతో ప్రతిజ్ఞ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, యువతి యువకులు, ఎన్.జి.వోలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు పోటెత్తిన ర్యాలీ కేశవ స్వామి ఆలయం

### అన్నదాన పథకానికి 10,000 విరాళం

**ఆత్రేయపురం జనవరి 25సూర్య న్యూస్ :** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ప్రపంచంలోనే అద్భుత ఆలయం భక్తులకు




ఆశ్చర్యం కలిగించే విగ్రహం, ముందు పురుసురూపం వెనకాల స్త్రీ రూపం నిత్యం కాల మధ్య నుంచి ప్రవహిస్తున్న నీరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్వామి ఆలయంలో ఐదు ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే విశాఖపట్నం చెందిన నాగవరపు రాజశేఖర్ వారి సతీమణి శ్వేత దంపతులు కలిసి జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ.10,116 విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు.దాతలకు అర్చక స్వాములతో ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించామని ఆలయ ఈవో భాగవతల వెంకటరమణమూర్తి తెలిపారు.

# ఓటు అనేది హక్కు మాత్రమే కాదు..బాధ్యత

### నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ

**గన్నవరం జనవరి 25సూర్య న్యూస్** రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాలతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలంలోని, రంగన్నగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు ఉదయం గ్రామ పంచాయితీ, గ్రామ రెవిన్యూ అధికారి ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామంలో 75 సంవత్సరాలు వయస్సు దాటిన వయోవృద్ధులు మైనేని కృష్ణారావు, తంగెళ్ళమూడి చిరంజీవి, లావు వీరరాఘవయ్య, కొలుసు గంగాజలం తదితరులను గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కసుకుర్తి అర్జునరావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మినారాయణ, గ్రామ టి.డి.పి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, గ్రామ రెవిన్యూ అధికారి జి.సీమోను తదితరులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇదే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు మాత్రమే కాదు... ఒక బాధ్యత, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే సరియైన ప్రజాస్వామ్యాన్ని సంపాదించుకోగలరు అన్నారు. 18 ఏళ్ళు నిండిన యువత అందరూ ఓటరుగా చేరి తమ హక్కును పొందాలని, పోలింగు రోజున బయటకు వచ్చి ఓటు



వేయనివారు ప్రలోభాలకు లొంగి ఓట్లు వేసినవారు రాష్ట్ర, దేశ పరిస్థితులు, ప్రజాస్వామ్యాన్ని గూర్చి మాట్లాడటానికి అనర్హులు. విద్యావంతులు సైతం సమయం లేదని, పోటీలో ఉన్నవారు తమకు నచ్చలేదనో, ఇలా ఏదో ఒక కారణంతో ఓటింగ్ నకు దూరంగా ఉంటున్నారని దీనివల్ల కొద్ది ఓట్ల తేడాతో అనర్హులు గద్దెనెక్కే అవకాశం ఉందని, ఇది భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపుతుంది, ఓటు వేయని పౌరుల వల్ల సమాజం మొత్తం నష్టపోతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. 2024 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఓటర్లందరూ చైతన్యంగా ఉండి 80 శాతం పైగా గన్నవరం నియోజకవర్గంతో సహా రాష్ట్రం మొత్తం ఓటింగ్ లో పాల్గొనటంవల్ల రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడి పరిపాలన గాడిన పడిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రస్తుతం జనవరి 5న తాజా ఓటరు లిస్టులు ప్రచురించినందున గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను కొత్తగా గ్రామంలో పెళ్ళిళ్లు అయ్యి గ్రామానికి వచ్చిన వధువులను కొత్తగా ఓటర్లుగా చేర్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయటానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, ఇలపర్తి సంసోను, బి.ఎల్.ఓ లు షేక్ నజీమున్నీసా, సి.హెచ్ ప్రసాద్, పోలీస్ మిత్ర షేక్ సహీదా, డిజిటల్ అసిస్టెంట్ తొమ్మండ్రు జయమ్మ, ఎం.పి.యు.పి. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి స్వర్ణలత, ఎస్.ఎం.సి చైర్మన్ నత్తా అబ్రహం తదితరులు పాల్గొన్నారు

## మన లక్ష్యం ఉన్నతంగా ఉండాలి అని అన్న ఏఎస్ఓ

**కొవ్వూరు/తాళ్ళపూడి జనవరి 25 సూర్య న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ లో ఓటరు దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి. గా నియోజక వర్గ స్వీప్ కో



ఆర్డినేటర్ మరియు అంబాసిడర్ ఐన జోడాల వెంకట్ హాజరై విద్యార్థులకు ఓటర్ దినోత్సవ ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు ఐ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని అన్నారు. ఓటు హక్కు కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి అని నేడు కుల, మత ప్రాంతీయ,వర్గ,లింగ బేధం లేకుండా ఓటు హక్కు ఉంది అని మనం ఓటు ను హక్కు లా కాకుండా విది గా బాధ్యత గా భావించాలి అని జోడాల అన్నారు. విద్యార్థులు ఆకాశమంతా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధన చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ దాదా సాహెబ్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

### పులేరు గ్రామంలో దిలీప్ బిల్డ్ కాన్ ఆధ్వర్యంలో

# రక్త దాన శిబిరం ఏర్పాటు

**గోరంట్ల జనవరి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలోగల పులేరు గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్



ఆధ్వర్యంలో దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ సంస్థ వారు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 50 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బెంగళూర్ టూ విజయ వాడ ప్యాకేజీ-1 జనరల్ మేనేజర్ మనీష్ చంద్ర దీక్షిత్,మేనేజర్(సేఫ్టీ) వికాస్ కుమార్,ప్రాజెక్ట్ టీం మెంబెర్స్,కొండాపురం పీ హెచ్ ఐ మెడికల్ ఆఫీసర్ డా.మాధవి, సిహెచ్ఓ నీలావాణి ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్ యాదవ్,జోనల్ సూపర్వైజర్ వెంకట్,లింక్ వర్కర్ రాజశేఖర్, బి.సి.టి.వి ల్యాబ్ టెక్నిషియన్లు సోమశేఖర్,చిట్టిబాబు,ఎమ్.ఎల్.హెచ్.పి శిల్పా, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా కరిసే మధు

**జగ్గయ్యపేట జనవరి25 సూర్య న్యూస్** ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైయఫ్) యన్ టి ఆర్ జిల్లా ప్రధమ మహా సభ లంక గోవింద రాజులు అధ్యక్షతన విజయవాడ ఏఐవైయఫ్ భవన్లో శనివారం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఆల్ ఇండియా



యూత్ ఫెడరేషన్ అధ్యక్షులుగా కరిసే మధుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్,ఏఐవైయఫ్ రాష్ట్ర కార్యదర్శి లెలిన్ బాబు,ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం

**దేవరపల్లి జనవరి 25 సూర్య న్యూస్** మండలంలోని ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నాను వాటర్గా గర్విస్తానుఅని నినాదాలు చేస్తూ దేవరపల్లి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓటు మీద అవగాహన ప్రజలకు కల్పించారు రాజ్యాంగాన్ని




అనుసరించి ఓటి యొక్క అవగాహన కల్పించారు దీనిలో భాగంగా సీనియర్ వాటర్ లను సన్మానించి కొత్త వాటర్ లకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమం లో తాసిల్దార్ కె రాజ్యలక్ష్మి రెవెన్యూ సిబ్బంది ఎండిఓ ఆఫీస్ సిబ్బంది కూటమి ప్రభుత్వం నాయకులు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ పోటీల్లోప్రతిభను చాటిన

# రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి

**మణుగూరు జనవరి 25 సూర్య న్యూస్:** జిల్లాస్థాయి అండర్-17 క్రికెట్ పోటీల్లో రాధిక కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థి వి. రావుల నాయక్ ప్రతిభను చాటాడు. శనివారం పాఠశాలలో యాజమాన్యం ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక మణుగూరు మండల రాజీవ్ గాంధీ నగర్



రాధికా కాన్సర్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వి రాహుల్ నాయక్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో( టిడిసిఏ) తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 17ఇంటర్ టి20 టోర్నమెంట్ లో 17 లో ఎంపిక చేయబడ్డాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ,ఎకడమిక్ డీన్, పిఈటి అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి హామీలో రాజకీయ జోక్యం తగ్గించాలి,వలసలు నివారించాలి

### - సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

**కర్నూలు బ్యూరో జనవరి 25 సూర్య న్యూస్:** జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యం తగ్గించాలని,వలసలు నివారణకు కృషి చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందిపై వేధింపులు ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి నారాయణ, ఎం.డి అంజిబాబులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట రమణయ్యను కలిసి వినతి పత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఎక్కువగా అయ్యాయని ఆ కారణం చేతనే ఆలూరు మండలంలో అరికెర గ్రామంలో హత్య జరిగిందన్నారు.అలాగే ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో ఇద్దరు క్షేత్ర సాయి సిబ్బంది గొడవపడి, పోలీస్ స్టేషన్లో పంచాయతీ చేసుకున్నారని, వీటన్నిటికీ కారణం నూతనంగా వచ్చిన ప్రభుత్వ విధానాలని విమర్శించారు. ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పు చేసి ఉంటే సస్పెండ్ చేసి



ఉద్యోగం నుంచి తొలగించవచ్చు, కానీ ఏ తప్పు లేనటువంటి వారిపైన కక్ష సాధింపు జరుగుతా ఉంది, అలాగే ఒకే గ్రామంలో కూటమి సిఫారసు చేసిన సీనియర్ మేటికి మస్టర్ ఇవ్వడం, రెగ్యులర్ సీనియర్ మేటి, ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉన్నవారికి మస్టర్ ఇవ్వడం జరుగుతుందనీ, ఈ కారణంగా వ్యవసాయ కూలీలు కూడా గ్రామాల్లో ఉండే రాజకీయాల వల్ల ఎవరి వద్ద మస్టర్ తీసుకొని పనికి వెళ్లాలో అర్థం కాక, సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని మండిపడ్డారు .జిల్లాలో ఇప్పటికే దాదాపుగా 3 లక్షలకు పైగా కుటుంబాలు వలసలు వెళ్లాయి, దీనికంతటికి కారణం ప్రభుత్వ విధానాలే అని వారన్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయి సిబ్బంది పైన వేధింపులు ఆపి వలసలు అరికట్టేందుకు కృషి చేయాలని వారన్నారు.అలాగే వలసైన కుటుంబాల పిల్లలు యొక్క చదువులు అర్ధాంతరంగా ఆగిపోకుండా ప్రత్యేకంగా సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేసి వారి విద్యాభ్యాసం నష్టపోకుండా చూడాలని డ్వామా పీడికి విన్నవించారు.ఇందుకు డ్వామా పీడీ స్పందిస్తూ సిపిఎం నాయకులు తెలిపిన విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

సూర్య



### ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి

**నల్ల బ్యాడ్జిలతో చిప్ప గిరి మండల ఏపీఓ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు నిరసన**

**చిప్పగిరి జనవరి 25 సూర్య న్యూస్ :** ఆలూరు మండలంలోని అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా



శిక్షించాలని,డిమాండ్ చేస్తూ చిప్పగిరి మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ సిబ్బంది నిరసన చేపట్టారు. శనివారం ఉపాధి హామీ ఏపీఓ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను ఉపాధి పనులు కు వెళ్లి వస్తుండగా దారుణంగా కారంపొడి చల్లి వేటకొడవలతో కిరాతకంగా నరకడం ఏమిటని వారు ఆరోపించారు. ఈరన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మారుతి, అంజి, నాగేంద్ర, రాంప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు కుందనగుర్తి ఆనంద్, రఘు, మారుతి, రాధకృష్ణ, లక్ష్మన్న, కదిరప్ప, శ్రీకాంత్, తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయి...

# ఉత్తమ ఎలక్ట్రోరల్ అవార్డు



**నంద్యాల జనవరి 25 సూర్య న్యూస్ :** 2024వ సంవత్సరంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును, ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ మరియు మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కి ఉత్తమ అవార్డు లభించింది.

### బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను అందుకున్న

# జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జనవరి 25 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గారి చేతుల మీదుగా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్



బాషా అందుకున్నారు.శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును అందుకున్నారు. బాపట్ల కలెక్టర్ గా 2024 లో ఓటర్ల జాబితా తయారీ, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో సమర్థవంతంగా పని చేసినందుకు ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను అందచేసింది.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**గుత్తి :** గుత్తి పట్టణంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, పలు ప్రైవేట్




విద్యాసంస్థలు, కళాశాలలకు చెందిన విద్యా ర్థులతో స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం గాంధీ చౌక్ లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా గుత్తి తహశీల్దారు డి.ఓబులేసు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై స్ డిప్యూటీ తహశీల్దారు సూరి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, రీ సర్వేయరు తహశీల్దారు లత, మండల సర్వేయర్ సాయి, వీఆర్వోలు, వీఆర్ఏలు,శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీ సాయి డిగ్రీ కళాశాల సిబ్బంది రంగస్వామి రెడ్డి, స్వరూప, రజని, శేఖర్, ప్రకాష్, యాగంటి, రామాంజనేయులు, నిజాముద్దీన్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన ఎస్పీ అశోక్ కుమార్, ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావనలకు ఆయన

# వైసిపి తరపున స్వాగతిస్తాం : మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు జనవరి 25 సూర్య న్యూస్** స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శనివారం దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లా నూతన ఎస్పీ అశోక్ కుమార్, ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావనలకు ఆయన వైసిపి తరపున స్వాగతిస్తున్నామన్నారు. కాగా గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజల ఆర్థిక భద్రత, కుటుంబ వ్యవస్థ చితికి పోకుండా వుండాలనే ఉద్దేశ్యంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా క్లబ్ ల వ్యవస్థ ను మూతవేయించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రొద్దుటూరు లోని జార్జ్ కారొనేషన్ క్లబ్, సుందరాచార్యుల క్లబ్ రెండు కూడా మూసివేయించామని, అందులో సభ్యులుగా వున్న పలువురు ఆ సమయంలో వారు క్లబ్ లో జూదం ఆడేందుకు అనుమతి ఇప్పించాలని కోరినా తాను అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతానికి విరుద్ధంగా వెళ్లలేదని వివరించారు. కాగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల కాలంలో క్లబ్ ల వ్యవస్థ తిరిగి ప్రారంభమైందని, జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు వున్న సమయంలో జూదం ఆడేందుకు ఆయన అనుమతించలేదని,



కానీ ఆయన బదిలీపై వెళ్లిన వెంటనే ఆ కార్యక్రమం పురుడు పోసుకుందన్నారు. ప్రస్తుతం గత 15 ు 20 రోజుల నుండి ప్రొద్దుటూరు జార్జ్ కారొనేషన్ క్లబ్ లో కూడా జూదం జరుగుతోందని, పోలీసులు విషయం తెలిసి కూడా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఒత్తిడితో మిన్నకున్నారని విమర్శించారు. కూటమి పాలనలో జూదంతో పాటు మిగిలిన అసాంఘిక కార్యకలాపాలు జరగడంతో పాటు ఊరూరా బెల్ట్ షాపులు వెలిశాయన్నారు. గతంలో తాను అసాంఘిక కార్యకలాపాలకు వత్తాసు పలికానని విమర్శించిన ప్రస్తుత ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఎందుకు అసాంఘిక కార్యకలాపాలు నిలువరించడం లేదని ప్రశ్నించారు. గతంలో తనను అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నానని నిందించిన టిడిపి నాయకులు ప్రవీణ్ ప్రస్తుతం ఎందుకు ప్రశ్నించడం లేదో తెలపాలన్నారు. జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డిఎస్పీ వీటిని నిలువరించాలని, లేని పక్షంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో త్వరలో జార్జ్ కారొనేషన్ క్లబ్ ఎదుట గాంధీ మార్గంలో నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, ఎంపీటీసి ఓబయ్య, నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**:ఎస్ ఐ మునీర్ అహమద్**

**చిలమత్తూరు (రూరల్) జనవరి 25 సూర్య న్యూస్ :** రోడ్డుభద్రతనియమాలుపాటించాలి ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు



పాటించాలని ఎస్ ఐ తెలియజేశారు శనివారం చిలమత్తూరు పోలీస్ అధికారులతో కలిసి స్థానికులు కోడికొండ చెక్ పోస్ట్ పురవీధులో ర్యాలీ నిర్వహించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించి నడపరాదని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అలా చేసినచో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్లకు టూవీలర్లు యువరాదని ఎవరైనా మైనర్లు ఇచ్చి వాహనాలను నడిపితే తల్లిదండ్రులకు జరిమానా విధించి కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి వాహనదారులు నియమ నిబంధనలు పాటించి ప్రమాదరహిత ప్రయాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎస్ ఐ సిబ్బంది పాల్గొన్నారు.

### మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

# అందజేసిన ఇంచార్జ్ సోదరులు

**విద్యార్థిని మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది :- టిడిపి ఇంచార్జ్**

**మంత్రాలయం జనవరి 25సూర్య న్యూస్ :** మండలం లోని సుంకేశ్వరి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని అనూష పొద్దున్న రెండు ఆటోలు ఢీకొనడం వల్ల విషాద గతంలో



మృతి చెందిన సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి అనూష భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ఇలాంటి అనూహ్య సంఘటన జరగడం తనను కలచివేతకు గురి చేసిందని సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి టిడిపి ఇన్చార్జి మరియు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సుంకేశ్వరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అనూష మృతి దేహానికి నివాళులర్పించారు.


### మధురపూడి విమానాశ్రయంలో నూతన

# టెర్మినల్ నిర్మాణలో అపశృతి

**ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఘటన స్థలాన్ని పరిశీలించినా లోపాలున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 25: సూర్య న్యూస్:** మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ సందర్భంగా రాఫ్టర్లు కూలిన నేపథ్యంలో శనివారం ఉదయం





ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఘటన స్థలాన్ని పరిశీలించారు. దురదృష్టకర ఘటనపై అధికారులతో సమీక్షించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైన ఉన్న గిర్డర్ల బోల్ట్‌లను బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారని, ఆ సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు ఎవరో లేకపోవడం వలన ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆమె పేర్కొన్నారు. కాంట్రాక్ట్ తీసుకున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్, ఎండి మనోజ్ పూసప్పన్, వైస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్ట్ డిజిఎం శరవణన్ లను ఈ ఘటనపై ఎంపీ పురందేశ్వరి నిలదీశారు. ఈ ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె బదులిస్తూ, పౌర విమానయాన మంత్రి కె రామమోహన్ నాయుడుతో కూడా మాట్లాడానని అన్నారు. ఇప్పటికే విమాన యాన అధికారులు విచారణ చేస్తున్నారని ఐఐటీ నిపుణుల బృందం కూడా విచారణ చేస్తుందని ఆమె తెలిపారు , నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేసారు.

### మద్దిలేటి నరసింహ స్వామి

# హుండీ ఆదాయ లెక్కింపు

**రంగాపురం జనవరి 25 సూర్య న్యూస్ :** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామాన వెలిసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం, లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటి




నరసింహ స్వామిని శని వారం అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించు కున్నారని ఆలయ కార్య నిర్వహణాధికారి ఉప కమి షనర్ ఎం. రామాంజనే యులు తెలిపారు. భక్తులు అభిషేకాలు, గండాదీపాలు, వ్రుట్ప వెంట్రుకలం తలనీలాలు వంటి మొక్కులు చెల్లించుకున్నారని తద్వారా దేవస్థానమునకు స్వామివారి సేవాటికెట్లు, లడ్డుప్రసాదము, కేశఖండనము, రూము బాడుగలు విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ. 2,88,115/- ఆదాయం వచ్చినట్లు అయన తెలిపారు.

### మధురపూడి విమానాశ్రయంలో...

# నూతన టెర్మినల్ నిర్మాణ రాఫ్టర్లు కూలిన నేపథ్యంలో బాధ్యులపై చర్యలు

**టెర్మినల్ ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల... సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 25 సూర్య న్యూస్:** మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ సందర్భంగా రాఫ్టర్లు కూలిన నేపథ్యంలో శనివారం రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారు ఘటన స్థలాన్ని పరిశీలించారు. దురదృష్టకర ఘటనపై అధికారులతో సమీక్షించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైన ఉన్న గిర్డర్ల బోల్ట్‌లను బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారని, ఆ సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు ఎవరూ లేకపోవడం వలన ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ తీసుకున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్, ఎండి మనోజ్ పూసప్పన్, వైస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్ట్ డిజిఎం





శరవణన్ లను ఈ ఘటనపై ఎమ్మెల్యే బత్తుల నిలదీశారు. నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.